

పురాతనమైన సమస్తరోగాలకు

ఆయుర్వేద చికిత్స

మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగులకు పరమాణికలతో వైద్యంచేయబడును.

శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము

నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం

మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

ప్రజల సమస్యలు..
మా బాధ్యత..

డైలీ న్యూస్ పేపర్
తెలుగు ప్రజల కోసం... తెలంగాణ కోసం...



Published from mahabub nagar | సంపుటి :26 | సంచిక :131 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | పేజీలు :12 | వేల రూ5 /-

వికసిత్ భారత్ లక్ష్యంలో
తెలంగాణ కీలక పాత్ర

భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 19: వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం తెలంగాణ వాటా ఉన్న స్థాయి నుంచి 5 శాతం నుంచి 10 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందుకోసం కేవలం ప్రభుత్వ రుణాలపై ఆధారపడే విధానానికి పరిమితం కాకుండా ప్రైవేట్, సంస్థాగత పెట్టుబడులను పెద్ద ఎత్తున సమీకరించే దిశగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలను తీసుకురావడంతో పాటు యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమని, వారి నైపుణ్యాలు, ప్రతిభను వినియోగించుకునేలా ఆర్థికాభివృద్ధి, ఉపాధి రంగాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సమతుల్య అభివృద్ధి ఫలాలు అందేలా **CURE--PURE--RARE** విధానాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను సృష్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రైవేట్ పెట్టుబడుల



సమీకరణకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. దేశాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కేంద్రం.. రాష్ట్రాలు సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పనిచేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కేంద్రం--రాష్ట్రాల మధ్య సమన్వయం, పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు అవకాశాల కల్పనతో తెలంగాణను వేగవంతమైన ఆర్థికాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను
విపరీతంగా ప్రోత్సహించారు

పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపెట్టు అన్న కిషన్ రెడ్డి

గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు

భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్



ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...
కేసీఆర్‌కు చెంపపెట్టు

మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ

ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా



దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక జరిగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గతంలో టీడీపీ టికెట్‌పై - మిగతా3లో

భారత యువత సత్తాకు
స్టార్టప్‌లే నిదర్శనం

20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ

భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ

చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని

రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం

కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే



ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని - మిగతా3లో

కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో
కొనసాగుతున్న భూ సర్వే



మెదక్, సెప్టెంబర్ 19: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల భూ సర్వే రెండో రోజూ కొనసాగింది. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని ఫామ్‌హౌస్‌ను ఆనుకొని ఉన్న భూములను అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజపూర్ గ్రామాల సరిహద్దుల్లో విస్తరించి ఉన్న సర్వే నంబర్ 325లోని 388 ఎకరాల భూములపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. గురువారం ఈ మూడు గ్రామాల సరిహద్దులను గుర్తించిన బృందాలు, రెండో రోజైన శుక్రవారం ఆ భూములకు సంబంధించిన పాత రైతుల వివరాలను, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను సేకరించాయి.ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవియా నాయక్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలు ఈ సర్వే ప్రక్రియను నిర్వహించాయి. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారం, రెవెన్యూ రికార్డుల ఆధారంగా అధికారులు సమగ్ర నివేదికను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. అయితే, ఈ సర్వే చేపట్టడానికి గల కచ్చితమైన కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక
సంఘాల ఎన్నికలు

హైదరాబాద్: అక్టోబర్ 9న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్టీసీ కార్మిక లోకం స్వచ్ఛందంగా పాల్గొనాలి మంత్రి పొన్నం ప్రభాకర్ గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగబోతున్నాయని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల చివరి గుర్తింపు ఎన్నికలు 2016 జూలై 19న జరిగాయని, ఆ తర్వాత ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోరాడిన అదే కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిందని అన్నారు.కార్మిక సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా - మిగతా3లో



ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు,
ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం

గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు

రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం

నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) - మిగతా3లో



ఎన్నికల అఫడవిట్లే
ఆధారాలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 19: తెలంగాణ రాజకీయాల్లో భూ వివాదాలు ఎప్పుడూ కేంద్రబిందువుగానే ఉంటాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయ పరిణామాలు ఆరోపణల స్థాయిని దాటిపోయాయి. అఫిడవిట్లు, అధికారిక పత్రాల ఆధారంగా సాగుతున్న ఒక వ్యూహాత్మక దాడిలా మారాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్ భూములు, కేటీఆర్ ఆస్తుల సంపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం పావులు కదుపుతున్న తీరు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రత్యేకించి గత ఎన్నికల అఫిడవిట్లను ప్రస్తుత వాస్తవాలతో బేరీజు వేస్తూ అధికార పార్టీ సంధిస్తున్న ప్రశ్నలు బీఆర్ఎస్ ను డిఫెన్స్‌లో పడేశాయి.రాజకీయ నాయకుల గతం, వర్తమానం మధ్య వ్యత్యాసాన్ని ఎత్తిచూపడానికి ఎన్నికల సంఘానికి సమర్పించే అఫిడవిట్లే అత్యంత ప్రామాణికమైన ఆయుధాలుగా మారుతుంటాయి. ప్రస్తుత వివాదంలోనూ కాంగ్రెస్ పార్టీ ఇదే వ్యూహాన్ని - మిగతా3లో



తెలంగాణ గొంతుక
తెలుగు దిన పత్రిక
ఆదివారం 20 సెప్టెంబర్ 2026

సంపాదకీయం

పొంచి ఉన్న హిమముంపు

హిమాలయాలు ఒక విశాలమైన సహజ జల వ్యవస్థ. దీని కారణంగా ప్రవహిస్తున్న నదులు దక్షిణాసియాలోని వందల మిలియన్ల కొద్ది ప్రజలకు జీవనాధారంగా ఉన్నాయి. హిమానీనదాలు వేగంగా కరుగుతుండటం, అలా కరిగిన నీటితో ఏర్పడిన సరస్సులు, అస్థిరంగా మారుతుండటం, మరోవైపు పర్వత ప్రాంతాలపై పర్యవేక్షణాలోపం కారణంగా హిమాలయాలు ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయని తాజా పరిశోధన తెలిపింది.నేపాల్, టిబెట్‌లో 1,300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి, భారీ విధ్వంసం సంభవించిన వరదల తర్వాత ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. హిమాలయ పర్యావరణ వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల కారణంగా ఏ స్థాయిలో ముప్పు పెరుగుతోందో ఈ పరిశోధనా ఫలితాలు తెలిపాయి.గ్లోబల్ కన్సల్టెన్సీ సిస్టమిక్ రిపోర్ట్ ప్రకారం, హిమాలయాల్లోని హిమానీనదాలు దశాబ్దం కిందటితో పోలిస్తే ఇప్పుడు 65 శాతం వేగంగా ద్రవ్యరాశిని కోల్పోతున్నాయి. ఈ నివేదికను ఇంటిగ్రేటెడ్ మౌంటైన్ ఇనిషియేటివ్ రూపొందించింది. దీనికి ఐసీఐఎంవోడీ, జీబీ పంత్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ సాంకేతిక సహకారం అందించాయి.హిమాలయ-కారాకోరం ప్రాంతంలో 40వేల హిమానీనదాలు ఉన్నట్లు అంచనా వేయగా, వాటిలో కేవలం 21 హిమానీ నదాలను మాత్రమే నిరంతరం,సమగ్రంగా పర్యవేక్షిస్తున్నారని రిపోర్టు చెబుతోంది. ఈ పర్యవేక్షణ లోటు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే హిమాలయాల భౌగోళిక స్వరూపం వేగంగా మారిపోతోంది.హిమానీనదాలు కరిగి వెనక్కి తగ్గుతున్న కొద్దీ, వాటి వెనుక పెద్ద పెద్ద సరస్సులు ఏర్పడుతున్నాయి. వీటిని రాళ్లు, మంచుతో కూడిన అస్థిరమైన సహజ అడ్డంకులు నిలువరించి ఉంచుతున్నాయి. సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పెర్మాఫ్రాస్ట్ , అంటే శాశ్వతంగా గడ్డకట్టిన నేల క్రమంగా కరిగి అస్థిరంగా మారుతోంది. ఎత్తైన పర్వత వాలు కూడా బలహీనపడుతోంది. దీని వల్ల ఒక ప్రమాదం మరో ప్రమాదానికి దారితీసే అవకాశం పెరుగుతోందని ఈ రిపోర్టు చెబుతోంది. ఈ ముప్పు స్థాయి ఎంత ఉంటుందో భారత్ వద్ద ఇప్పటికే ఆధారాలు ఉన్నాయి.భారత్ భూభాగంలో సుమారు 18 శాతం హిమాలయ ప్రాంతమే ఉన్నప్పటికీ, దేశంలో సంభవించే విపత్తుల్లో దాదాపు 35 శాతం ఈ ప్రాంతంలోనే జరుగుతున్నాయని నివేదిక చెబుతోంది. 2025లో భారత హిమాలయ ప్రాంతంలోని అధికప్రమాదం ఉన్న 189 హిమానీనద సరస్సులపై నిర్వహించిన శాస్త్రీయ అంచనా తర్వాత వాటిల్లో 56 సరస్సులను 'అత్యంత ప్రమాదకరమైనవిగా' వర్గీకరించినట్లు జూలైలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. భారత హిమాలయ నదీ పరివాహక ప్రాంతాల్లో 10 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న 2,485 హిమానీనద సరస్సులను కేంద్ర జల సంఘం పర్యవేక్షిస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.సహజ ఆనకట్టలను బద్దలుకొట్టుకుని కొట్టి హిమానీనదాలుఒక్కసారిగా పొంగిపొర్లితే ఎంతటి విధ్వంసం జరుగుతుందో హిమాలయాలు ఇప్పటికే చవిచూశాయి.2023లో హిమానీనద సరస్సు ఉప్పొంగి వచ్చిన వరదల కారణంగా సిక్కింలో కనీసం 70 మంది చనిపోయారు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. 2021లో ఇలాంటి విపత్తు కారణంగా రిషిగంగా, ధౌలిగంగా లోయల్లో భారీ వరదలు సంభవించి 200 మందికిపైగా మరణించారు.అయితే హిమాలయాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం ఇలాంటి భారీ వరదలకే పరిమితం కాలేదు.ఈ శతాబ్దం మధ్య నాటికి చాలా హిందూ కుష్ హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాల్లో 'పీక్ వాటర్' ఏర్పడుతుందని ఐసీఐఎంఓడీ పేర్కొంది. అంటే, హిమానీనదాలు కరిగే కొద్దీ నదుల్లోకి చేరే నీటి పరిమాణం ఒక దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఆ తర్వాత హిమానీనదాలు మంచు ద్రవ్యరాశిని కోల్పోతూ పోవడంతో ఆ నీటి ప్రవాహం క్రమంగా తగ్గడం మొదలవుతుంది.హిమాలయాలపై ఆధారపడటం వల్ల ఆర్థికంగా ఎంత ప్రమాదకరమో ఈ కొత్త పరిశోధన స్పష్టం చేస్తోంది.హిమాలయాల నుంచి లభించే నీరు భారత జీడీపీలో దాదాపు 20 శాతానికి ఆధారంగా ఉందని నివేదిక అంచనా వేసింది. గోధుమ, వరి, టీ సాగుతో పాటు జలవిద్యుత్, తీర్థయాత్రల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ఈ నీరే కీలకంగా ఉందని తెలిపింది."హిమాలయాలు మన భూమికి మూడో ధ్రువం లాంటివి, ఆర్కిటిక్ లేదా అంటార్కిటికా ధ్రువంలా కాకుండా ఇక్కడ కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు" అని ఆర్థికవేత్త లార్డ్ నికోలస్ స్టెర్న్ అన్నారు.ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీలకమైన మౌలిక వసతులతో ముడిపడి ఉంది," అని ఆయన అన్నారు. అయితే వాటికి ఆధారంగా ఉన్న పర్యావరణ వ్యవస్థ "పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయే కీలక దశకు చేరువవుతోంది" అని ఆయన హెచ్చరించారు.హిమాలయల్లో హిమానీ నదాల కరుగుదలకు బ్లాక్ కార్బన్ దాదాపు మూడోవంతు కారణమని సిస్టమ్ఐక్యూ పరిశోధన అంచనా వేసింది. ఇందులో అధిక భాగం మైదాన ప్రాంతాల్లోని ఇటుక బట్టీల నుంచి వెలువడుతోంది. మంచు, హిమానీనదాలపై పేరుకునే ఈ మసి ఎక్కువ సూర్యకాంతిని గ్రహించడం వల్ల అవి మరింత వేగంగా కరుగుతాయి.ప్రపంచవ్యాప్తంగా వెలువడే గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలతో పోలిస్తే, బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం భారత్, పొరుగు దేశాలు నేరుగా చర్యలు తీసుకోగల అంశం అని నివేదిక పేర్కొంది."హిమాలయాలు ఒక కీలక మలుపు దశకు చేరుకుంటున్నాయి. లక్షలాది మంది ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ఇప్పుడు ప్రమాదంలో ఉన్నాయి," అని సిస్టమ్ఐక్యూ సీనియర్ డైరెక్టర్, నివేదిక ప్రధాన రచయిత అరుషి చోప్రా అన్నారు. "హిమానీనదాలు పదేళ్ల క్రితం కంటే ఇప్పుడు మరింత వేగంగా కరుగుతున్నాయి" అన్నారు. బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం, హిమానీనదాల పర్యవేక్షణను పెంచడం, ముందస్తు ప్రమాద హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం, కొండ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని మార్చడం వంటివి ఉన్నాయి.విపత్తును ఎదుర్కొనే సన్నద్ధతను పెంచడం నివేదిక సూచించిన ప్రధానమైన లక్ష్యాల్లో ఒకటి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం నుంచి కీలకమైన నిర్మాణాలు దెబ్బతినకుండా కాపాడటం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలు ముందే నిర్ణయించుకోవాలని పేర్కొంది.మరో ముఖ్యమైన సూచన పర్యటకంపై పునరాలోచన. భారత హిమాలయ ప్రాంతంలో ఏడాదికి దాదాపు 40 కోట్ల పర్యటక సందర్శనలు నమోదవుతున్నాయి. పర్యటకుల సంఖ్యను వీలైనంతగా పెంచడమే లక్ష్యంగా కాకుండా, పర్యటకం ద్వారా వచ్చే విలువ స్థానికంగానే మిగిలి, తిరిగి ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడేలా విధానాన్ని మార్చాలని పరిశోధకులు సూచిస్తున్నారు.హిమాలయాల్లో ఎదురయ్యే ప్రమాదాలు రానురాను మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని ఐసీఐఎంఓడి డైరెక్టర్ జనరల్ పెమా గ్యామ్‌ట్సో తెలిపారు."హిమానీనదాలు కరిగిపోతున్నాయి. శాశ్వతంగా గడ్డకట్టిన నేల, ఎత్తైన కొండ వాలు ప్రాంతాలు మరింత అస్థిరంగా మారుతున్నాయి. దీని వల్ల దిగువ ప్రాంతాల్లోని ప్రజలు, అక్కడి మౌలిక సదుపాయాలు కూడా ఒకదానితో ఒకటి ముడిపడిన వరుసగా సంభవించే ప్రమాదాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారు" అని చెప్పారు.ఈ ప్రమాదాలకు హిమాలయాలపై గీసిన దేశ సరిహద్దులు అడ్డుకావు. ఇలాంటి విపత్తులు "జాతీయ సరిహద్దులను పట్టించుకోవు. ఏ ఒక్క దేశం వాటిని ఒంటరిగా ఎదుర్కోలేదు" అని గ్యామ్‌షో అన్నారు.అందుకే సరిహద్దులు దాటి పర్యవేక్షణ, ప్రమాదాల సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం, విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచేందుకు సంయుక్తంగా పెట్టుబడులు పెట్టడం అత్యవసరంగా మారాయి. ఈ పర్వతాలపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది ప్రజల ప్రాణాలను, జీవనోపాధులను, ఆర్థిక వ్యవస్థలను రక్షించడానికి కూడా ఇది చాలా ముఖ్యం.

పాకిస్తాన్ లో పెట్రోల్ 384.34, డీజిల్ ధర 415.83

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19:పశ్చిమాసియాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధనాన్ని ఆదా చేసేందుకు పాకిస్తాన్ పొదుపు చర్యలను ప్రకటించింది. ఈ ఏడాది పాక్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇది రెండోసారి. పాకిస్తాన్ మంత్రివర్గం ఆమోదించిన ఈ నిబంధనలు మూడు నెలల పాటు అమలులో ఉంటాయి. ఈ వారంలోనే పాకిస్తాన్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్‌పై పీకేఆర్ 4.10, హై-స్పీడ్ డీజిల్‌పై పీకేఆర్ 6.41 చొప్పున ధరలను పెంచింది. దీంతో పెట్రోల్ ధర పీకేఆర్ 384.34కు, డీజిల్ ధర పీకేఆర్ 415.83కు చేరాయి.హార్ముజ్, బాబ్-ఎల్-మండేబ్ జలసంధుల వద్ద భద్రతా పరిస్థితులు క్షీణించడం వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలగొచ్చని అధికారికంగా హెచ్చరిస్తూనే ఈ ధరల పెంపును ప్రకటించారు. అదే సమయంలో రియాద్ ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌పై దాడితో సహా సౌదీ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి.పెట్రోలియం ఉత్పత్తుల ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ వాహనాలకు ఇచ్చే ఇంధన కోటాను తగ్గించాలని పాకిస్తాన్



ఆదేశించింది. కొత్త వాహనాల కొనుగోలు, అధికారుల విదేశీ పర్యటనలు, అధికారిక విందులపై (విదేశీ ప్రతినిధులు, సందర్శకులకు ఇచ్చే విందులు మినహా) నిషేధం విధించింది. దీంతో పాటు, ఐటీ సేకరణ మినహా ఇతర మన్నికైన వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. సమావేశాలను టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు.మార్కెట్లను రాత్రి 9 గంటలకు, కళ్యాణ మండపాలను 10 గంటలకు, రెస్టారెంట్లను 11 గంటలకు మూసివేయాల్సి ఉంటుంది. అయితే ఔషధ దుకాణాలు, మెడికల్ ల్యాబ్‌లకు ఈ ఆంక్షల నుండి మినహాయింపు ఇచ్చారు. ఏప్రిల్‌లో విధించిన పొదుపు చర్యలను, ఇరుపక్షాల మధ్య శాంతి చర్చలు ప్రారంభం కావడంతో జూన్‌లో ఉపసంహరించుకున్నారు.ప్రస్తుతం ఈ ఆంక్షలు ఇస్లామాబాద్‌కే పరిమితమైనప్పటికీ, ప్రావిన్సులు (రాష్ట్రాలు), ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా ఇవే విధానాలను అమలు చేయాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో విపరీతంగా పెరుగుతున్న ధరలు, ప్రభుత్వంపై భారాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని ఎలా దెబ్బతీస్తున్నాయో పాక్ ఇంధన శాఖ మంత్రి అవాయిస్ లెఘారీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్‌లు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు.మరోవైపు, పెంచిన ధరలను తగ్గించకపోతే వచ్చే వారం దేశవ్యాప్త నిరసనలు చేపడతామని 'జమాత్-ఇ-ఇస్లామీ' (జీ×) పార్టీ హెచ్చరించడంతో ప్రజాందోళనలు చెలరేగుతాయనే ఒత్తిడిలో ప్రభుత్వం ఉంది.

వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్ లైన్ క్లాసులు

ఐటీ, విద్యా సంస్థలకు పోలీసుల సూచనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 19:హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల అంచనాలు, గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక ట్రాఫిక్ అడ్వైజరీ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ వరకు వాతావరణ పరిస్థితులు, నిమజ్జన ఊరేగింపుల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులకు వీలైనంత వరకు మధ్యాహ్నం 2 గంటల తర్వాత దశలవారీగా ఎర్లీ లాగౌట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని కోరారు.భారీ వర్షాలు, వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో రోడ్లపై ప్రయాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు మెయిన్ రోడ్లపై ట్రాఫిక్



ఒత్తిడిని కంట్రోల్ చేసేందుకు ఈ సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలు కూడా పరిస్థితులకు అనుగుణంగా ఆన్‌లైన్, వర్చువల్ తరగతులు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. విద్యార్థులు, చిన్నారులు ప్రతికూల వాతావరణంలో ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడటంతో పాటు అత్యవసర సేవలకు రహదారులపై సాఫీగా రాకపోకలు సాగేందుకు సహకరించాలని సైబరాబాద్ పోలీసులు కోరారు.వాతావరణ పరిస్థితులు, గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిగణనలోకి తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జారీ చేసిన అడ్వైజరీలో పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థుల ప్రయాణ అవసరాలను తగ్గించడం ద్వారా రోడ్లపై రద్దీని కంట్రోల్ చేయవచ్చని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత, సాఫీగా ట్రాఫిక్ నిర్వహణ కోసం సంస్థలు, విద్యా సంస్థలు పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఏవియేషన్ రంగంలో తెలంగాణ యువతకు లక్కీ ఛాన్స్!

హైదరాబాద్, సెప్టెంబర్ 19: తెలంగాణ విద్యార్థులకు విమానయాన రంగంలో అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, అత్యుత్తమ శిక్షణ కల్పించే లక్ష్యంతో సాంకేతిక విద్యాశాఖ కీలక అడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న 'తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ' తో సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా. కే. కేశవరావు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

ఒప్పందంలోని కీలక అంశాలు

సమగ్ర శిక్షణ: జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ మూడేళ్ల డిప్లొమా ప్రోగ్రామ్ చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు.థియరీ, ప్రాక్టికల్స్: విద్యార్థులకు తరగతి గది థియరీతో పాటు ల్యాబ్ ప్రాక్టికల్స్, ఆధునిక ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై ప్రత్యక్ష ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ కల్పిస్తారు.2,100 గంటల ఇండస్ట్రియల్ ట్రైనింగ్: డిప్లొమా



చివరి ఏడాదిలో భాగంగా **TGSAA** లో ఏడాది పాటు దాదాపు 2,100 గంటల నిడివితో ప్రత్యక్ష ప్రాక్టికల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ పొందే అవకాశం కల్పిస్తున్నారు.

భద్రతా ప్రమాణాలు: విమానాల నిర్వహణలో ఏవియేషన్ సేఫ్టీ, సెక్యూరిటీ ప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. ఈ శిక్షణ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×), బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ నిబంధనలకు అనుగుణంగా సాగుతుంది.

ఉపాధి అవకాశాలు: ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ప్రముఖ ఎయిర్‌లైన్స్, ఎంఆర్ఓ (వీ=ా)లు, ఏరోస్పేస్ రంగాంశాలతో నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది.

ఐదేళ్ల కాలపరిమితి: సాంకేతిక విద్యాశాఖ – **TGSAA** మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. 90 శాతం హాజరుతో పాటు ఉత్తమ పనితీరు ప్రమాణాలు కనబరిచిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తారు.ఈ చొరవ తెలంగాణలోని యువతకు ఏవియేషన్ రంగంలో నైపుణ్యాలను పెంచి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని, సాంకేతిక విద్య – పరిశ్రమ అనుసంధానానికి ఇది గొప్ప నిదర్శనమని అధికారులు తెలిపారు.

ఎర్రవల్లి ఫామ్ హౌస్ సర్వే...

హైదరాబాద్, సెప్టెంబర్19:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం మరోసారి తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపూర్ పరిధిలోని భూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. భూముల సర్వే నంబర్లు, పాత రికార్డులు, ప్రభుత్వ భూములు, పట్టా భూముల వివరాలను సేకరిస్తూ రిపోర్టును తయారు చేసే పనిలో అధికారులు పడ్డారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై వాస్తవాలను తేల్చేందుకు విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బుధవారం రోజున అసెంబ్లీలో అధికారులను ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ మొదలైంది. విచారణను 30 రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇందులో భాగంగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో పాత ఫైళ్లు, రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎర్రవల్లి, వెంకటాపూర్, పరిసర గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించి.. ఆయా భూముల స్వరూపం, యాజమాన్య వివరాలు, గత రికార్డులను సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన వివరాలను వేర్వేరుగా పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఫామ్‌హౌస్ పరిధి, దాని చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డులపై అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే మొత్తం ఫామ్‌హౌస్ విస్తీర్ణం ఎంత.. అందులో పట్టా భూమి ఎంత.. ప్రభుత్వ, అసైన్డ్ భూమి ఏ మేరకు ఉంది అనే అంశాలను అధికారులు నిర్ధారించాలని ఆయన ఆదేశించారు. ఫామ్‌హౌస్ మొత్తం విస్తీర్ణంపై కూడా స్పష్టత తీసుకురావాలని సూచించారు.అయితే.. ఈ ఆరోపణలు ప్రస్తుతం అధికారుల విచారణలో ఉన్న అంశాలే కాగా.. 388 ఎకరాల భూమి ఫామ్‌హౌస్‌లో భాగమైందా.. భూముల రికార్డుల్లో ఏవైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా.. అనే విషయాలు విచారణ పూర్తయిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భూముల ప్రస్తుత పరిస్థితితో పాటు గతంలో వాటి పరిస్థితి ఎలా ఉండేదనే విషయాన్ని తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులు టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నట్లు సమాచారం. గూగుల్ ఎర్త్ వంటి శాటిలైట్ మ్యాప్‌లలోని పాత చిత్రాలను పరిశీలించి.. గతంలో భూముల వినియోగం ఎలా ఉండేది, ప్రస్తుతం ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి, శాటిలైట్ చిత్రాలను సమన్వయం చేసి అధికారులు వాస్తవ పరిస్థితిని అంచనా వేయనున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే నోటీసులు జారీ చేసినట్లు అధికారికంగా నిర్ధారిత సమాచారం వెలువడే వరకు దీనిని ఖరారు చేయడం సరికాదు. అధికారులు రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.మరోవైపు, భూములపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేస్తున్నారు. భూముల వివరాలను అధికారిక రికార్డులు, ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇరు కుటుంబాల ఆస్తులపై న్యాయమూర్తి అధ్వర్యంలో విచారణ జరపాలని సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రెవెన్యూ అధికారులు సేకరిస్తున్న రికార్డులపై ఆసక్తి నెలకొంది.ఫామ్‌హౌస్ పరిధిలోని భూముల్లో ఏవి పట్టా భూములు, ఏవి ప్రభుత్వ భూములు, ఏమైనా అసైన్డ్ భూములు ఉన్నాయా.. రికార్డుల్లో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి మధ్య ఏమైనా తేడా ఉందా వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయిన తర్వాత అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

ప్రీతిరెడ్డికి కమలమే ఛాయిస్

హైదరాబాద్, సెప్టెంబర్ 19:మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత చామకూర మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి క్రమంగా మేడ్చల్, మల్కాజిగిరి పరిధిలో తన రాజకీయ యాక్టివిటీని వేగవంతం చేస్తున్నారు. నియోజకవర్గంలో సొంత వర్గంతో ప్రత్యేక పర్యటనలు, జాతీయవాద భావజాలం ప్రతిబింబించేలా విద్యాసంస్థల్లో కార్యక్రమాలు, కమలనాథులతో తరచూ సత్సంబంధాలు కొనసాగిస్తుండటం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో ఊహాగానాలు, స్థానిక నేతల విభేదాల నడుమ ఆమె చూపు బీజేపీ వైపే ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తుండటంతో.. మల్లారెడ్డి ఫ్యామిలీ నుంచి త్వరలోనే ఒకరు కమలం గూటికి చేరడం దాదాపు ఖాయమనే ప్రచారం సాగుతోంది.ప్రీతిరెడ్డి బీజేపీ బాట పడితే పార్టీలో సరికొత్త రాజకీయ చిక్కులు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ప్రస్తుతం ఈటల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకవేళ మల్లారెడ్డి కుటుంబం తమ పొలిటికల్ ఫ్యూచర్ కోసం బీజేపీ లోక్‌సభ టికెట్ సీనియర్ నేత ఈటల రాజేందర్ భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. గతంలో హుజూరాబాద్



ప్రాతినిధ్యం వహించిన ఈటల, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి మళ్లీ తన పాత నియోజకవర్గానికి పరిమితమవుతారా లేక మల్కాజిగిరి కేంద్రంగానే తన పట్టు నిలుపుకుంటారా అనేది కమలం పార్టీలో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది.మరోవైపు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగితే భవిష్యత్తులో గెలుపు అవకాశాలు ఏమాత్రం ఉంటాయనే దానిపై మల్లారెడ్డి కుటుంబంలో అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, గులాబీ కేడర్‌లోనూ నిస్తేజం ఆవహించడంతో బీఆర్ఎస్ టికెట్ ఖాయమైనా విజయావకాశాలు తక్కువేనని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే, ప్రాంతీయ పార్టీల కంటే జాతీయ స్థాయిలో బలంగా ఉన్న బీజేపీని ఎంచుకోవడమే తమ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు రక్షణగా ఉంటుందనే వ్యూహంతోనే ఈ పావులు కదుపుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి.మల్లారెడ్డి కుటుంబంలో మొదలైన ఈ రాజకీయ మార్పుల తుఫాను కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాకుండా, మేడ్చల్-మల్కాజిగిరి ప్రాంతంలోని గులాబీ, కమలం పార్టీల సమీకరణాలను తలకిందులు చేసేలా కనిపిస్తోంది. సొంత పార్టీ బీఆర్ఎస్‌లో భవిష్యత్తు లేదని తేల్చుకుని బీజేపీ తలుపు తడుతున్న మోస్ట్ పవర్‌ఫుల్ ఫ్యామిలీకి కమలనాథులు ఎలాంటి హామీ ఇస్తారు? ఈటల రాజేందర్ లాంటి దిగ్గజ నేత ఈ పరిణామాలను ఎలా తట్టుకుంటారు? అనేవి రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన మలుపులుగా మారనున్నాయి.

నవంబర్ 9న వరంగల్
ఎయిర్ పోర్టు టెక్నికల్ బిడ్..

హైదరాబాద్, సెప్టెంబర్ 19:తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. రాష్ట్రంలో ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే అందుబాటులో ఉండగా.. రానున్న రోజుల్లో మరో ఎయిర్‌పోర్ట్ కూడా రానుంది. అదే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్. ఈ కొత్త ఎయిర్ పోర్ట్‌పై తాజాగా కీలక ముందడుగు పడింది. రూ.213.59 కోట్లతో ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులకు టెండర్ షెడ్యూల్ ప్రకటించారు. డొమెస్టిక్ టెర్మినల్, ఏటీసీ టవర్ నిర్మాణానికి తాజాగా టెండర్లను ఆహ్వానించారు. ఇక ఫైర్ స్టేషన్, సబ్ స్టేషన్, ఈ అండ్ ఐ వర్క్ షాప్ నిర్మాణం చేయనున్నారు. 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన విధించింది. ఈ నెల 28వ తేదీన ఎయిర్‌పోర్టులో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 3వ తేదీ వరకు బిడ్ల దాఖలుకు అవకాశం కల్పించారు.నవంబర్ 9వ తేదీన టెక్నికల్ బిడ్లను తెరవనున్నారు. నవంబర్ 30న ఫైనాన్షియల్ బిడ్లను ఓపెన్ చేయనున్నారు. తాజాగా ఈ ఎయిర్ పోర్ట్ పనులపై అధికారులతో కలెక్టర్ డాక్టర్ సత్యశారద సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై చర్చించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే ఈ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతులు జారీ చేసింది. రూ.496.86 కోట్ల అంచనాతో అనుమతులు ఇచ్చింది. భూసేకరణ, చట్టబద్దమైన అనుమతులు, మౌలిక సదుపాయాల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. దీంతో ఇప్పటికే ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయగా.. ఇప్పుడు పనుల కోసం టెండర్లను ఆహ్వానించింది. దీంతో త్వరలోనే ఎయిర్‌పోర్ట్ పనులు మొదలుకానున్నాయి.త్వరలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీని శంకుస్థాపనకు ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అటు మామునూరు ఎయిర్‌పోర్టుతో పాటు ఆదిలాబాద్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల కోసం ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. అయితే మామునూరు ఎయిర్‌పోర్టును కాకతీయ స్టైల్లో డిజైన్ చేయనున్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా డిజైన్‌కు రూపకల్పన చేశారు. అటు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై కూడా కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే భూసేకరణ కోసం కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. చుట్టపక్కల గ్రామాల్లో భూమిని సేకరించనున్నారు. ఈ



ఏడాదిలోనే ఎయిర్‌పోర్ట్ పనులను స్టార్ట్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ పూర్తయితే రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగం జరగనుంది. కొత్త కంపెనీల ఏర్పాటు, లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి చెందటం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. దీని వల్ల లాజిస్టిక్ కంపెనీలకు కూడా లాభం జరగనుంది.

హైదరాబాద్‌లో ప్రమాదకరంగా
ఒరిగిన భవనం బాహుబలి క్రేన్‌తో కూల్చివేత

హైదరాబాద్ గోపన్‌పల్లిలో ప్రమాదకరంగా ఒరిగిన భవనం

శుక్రవారం ఒక్కసారిగా ఒరగడంతో స్థానికుల్లో భయాందోళనలు

అక్రమ నిర్మాణంగా తేల్చిన అధికారులు

బాహుబలి క్రేన్ సహాయంతో కూల్చివేత పనులు ప్రారంభం

చుట్టుపక్కల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

హైదరాబాద్ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి ఎన్టీఆర్ నగర్‌లో ప్రమాదకరంగా ఒక వైపునకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం కూల్చివేత పనులను అధికారులు చేపట్టారు. శుక్రవారం ఈ భవనం అకస్మాత్తుగా ఒక పక్కకు ఒరగడంతో స్థానిక నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. భవనం ఏ క్షణంలోనైనా కుప్పకూలే ప్రమాదం ఉండటంతో, ముందుజాగ్రత్త చర్యగా చుట్టుపక్కల ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం, శనివారం ఉదయం భవనాన్ని సురక్షితంగా కూల్చివేసేందుకు భారీ 'బాహుబలి క్రేన్'ను రంగంలోకి దించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిపుణుల పర్యవేక్షణలో కూల్చివేత ప్రక్రియ కొనసాగుతోంది. అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో, ఈ భవనాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించినట్లు వెల్లడైంది. నిర్మాణంలో నాణ్యతా లోపాలు, పటిష్ఠమైన పునాది లేకపోవడం వల్లే భవనం ఒరిగినట్లు అధికారులు



భావిస్తున్నారు. ఈ ఘటనతో నగరంలో అక్రమ నిర్మాణాల భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

దేశ ప్రయోజనాల కోసం మోదీకి అండగా నిలవాలి

ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం

మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్

VKS... ఇదే భారత్ అభివృద్ధి మంత్రం

అయోధ్య రామమందిర నిర్మాణ కలను మోదీ నిజం చేశారు

దేశంలో నదుల అనుసంధానం ప్రధాని మోదీతోనే సాధ్యం

వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించారు...

ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా చాటారు

వారణాసి, సెప్టెంబర్ 17:"రైట్ టైమ్.. రైట్ లీడర్ నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు.. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలి. ఎన్డీఏ ఐక్యతే దేశానికి బలం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని, ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాశీ-వాద్నగర్ సేవా యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న మార్పులను ఆయన వివరించారు. అలాగే మోదీ నాయకత్వంలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందనే విషయాన్ని చెప్పారు. ఇక ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువలేమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి. కాశీ పుణ్యక్షేత్రం నుంచి నరేంద్ర మోదీ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక్కడి ప్రజలు వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు... దేశానికి ఓ లీడర్‌ను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. ఎఖూ అనేది అభివృద్ధి మంత్రం... ఈ మంత్రంతో దేశం అభివృద్ధి చెందుతోంది. ఎ అంటే వాద్నగర్, ఖ అంటే కాశీ, ూ అంటే సెప్టెంబర్. ప్రజలకు సేవ చేస్తే.. దేశానికి సేవ చేయడమేనని ప్రధాని నరేంద్ర మోదీ నమ్ముతారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జేజేఎం, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగదును జమ చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు.

కోవిడ్ వ్యాక్సిన్ తో 140 కోట్ల ప్రజలను కాపాడారు

"ప్రపంచంలోని వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న సందర్భంలో నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు. 200 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించిన ప్రధాని నరేంద్ర మోదీ కరోనా బారి నుంచి ప్రజలను కాపాడారు. 101 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్లను ఉచితంగా సరఫరా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. విశ్వ మానవాళి సంక్షేమం కోసం డబ్బులు గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా కోవిడ్ వ్యాక్సిన్లను నరేంద్ర మోదీ ఉచితంగా వివిధ దేశాలకు అందించారు. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ ఇలాంటి విధానాలతో మేకిన్ ఇండియా కాన్సెప్ట్ బలోపేతం అయ్యేలా చేశారు. గతంలో డిఫెన్స్ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం.. కానీ ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండెక్టర్ టెక్నాలజీస్ వంటి వాటితో పాటు... రోబోటిక్స్ వంటి వాటిని ప్రధాని మోదీ అర్థం చేసుకోగలరు.. వాటి వల్ల యువతకు లబ్ధి చేకూర్చగలరు. గతంలో యువత ఉద్యోగాల మీద ఆధారపడేవాళ్లు. కానీ ప్రధాని దూరదృష్టితో 2.20 లక్షల స్టార్టప్ ల ద్వారా యువతే ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత చేరారంటే దానికి ప్రధాని నరేంద్ర మోదీనే కారణం. అద్భుతమైన స్టార్టప్ ఎకో సిస్టం కలిగిన దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ప్రధాని చేస్తున్న కృషి అపూర్వం.. భేటీ బచావో-భేటీ పడావో, లక్పతీ దీదీ వంటి పథకాలే దీనికి

భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'అ+ూ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు

దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు... కేసీఆర్‌కు చెంపపెట్టు

- మొదటి పేజీ తరువాయి

గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు. కేసీఆర్ చర్యల వల్లే రాష్ట్రంలో ఫిరాయింపుల సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు. అదే సమయంలో బీజేపీపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాలను కూల్చివేయడం, పార్టీలను చీల్చడం బీజేపీకి అలవాటని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

- మొదటి పేజీ తరువాయి

గుర్తింపు కల్పించే ఎన్నికలు జరగకుండా గత ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని మంత్రి ఆరోపించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం కార్మిక సంఘాల గుర్తింపు ప్రక్రియను కొనసాగించకుండా కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందన్నారు.

ప్రజాపాలనలో ఆర్టీసీకి పునర్జీవం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులను కూడా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.తాజాగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అక్టోబర్ 9న ఆర్టీసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. కార్మిక సోదరులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు,

ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

- మొదటి పేజీ తరువాయి

గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

ఎన్నికల అఫడవిట్లే ఆధారాలు..

- మొదటి పేజీ తరువాయి

అమలు చేస్తోంది. 2004లో కరీంనగర్ లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసిన సమయంలో కేసీఆర్ సమర్పించిన అఫిడవిట్‌లో తనకు కనీసం ఒక్క ఎకరం వ్యవసాయ భూమి కూడా లేదని స్పష్టంగా పేర్కొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2009 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉన్నట్లు చూపించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు..కానీ తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పదేళ్ల అధికార కాలం ముగిసేనాటికి ఈ కుటుంబం చేతిలో వేల ఎకరాల భూములు, వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూరాయనేది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైంది. ఉద్యమ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని, ప్రాణాలర్పించిన అమరుల త్యాగాల పునాదుల మీద ఎదిగిన నేతలు, ఇంత భారీ స్థాయిలో సంపదను ఎలా కూడబెట్టారంటూ కాంగ్రెస్ సంధిస్తున్న ప్రశ్నలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ నిర్వహణపై అప్పట్లోనే విపక్షాలు అనేక విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములు, పేదల భూములు, దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ అంశంపై కేవలం మాటల యుద్ధానికే పరిమితం కాకుండా.. సెక్షన్ 22ఏ కింద ఉన్న వివాదాస్పద భూముల వ్యవహారంపై అధికారికంగా రెవెన్యూ విచారణకు ఆదేశించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది.అసెంబ్లీ వేదికగా కూడా దీనికి సంబంధించిన పత్రాలను, రికార్డులను ప్రదర్శించి బీఆర్ఎస్ అధినేతను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్‌ను 'భూబకాసురుడు' అంటూ మంత్రి పొంగులేటి అభివర్ణించడం, కేటీఆర్ తన అమెరికన్ సక్సెస్, వంశపారంపర్య ఆస్తుల గురించి చేసిన ప్రకటనలను తప్పుపట్టడం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఈ అంశం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది.

డెల్ టెక్నాలజీస్‌తో TASK కీలక ఒప్పందం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: రాష్ట్రంలోని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించడంతో పాటు వారిని ఉద్యోగాలకు సిద్ధం చేసే లక్ష్యంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ , డెల్ టెక్నాలజీస్ మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. 'ఉడాన్' కార్యక్రమం అమలులో భాగంగా ఈ భాగస్వామ్యం కొనసాగనుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25 శిక్షణ కేంద్రాల్లో 5,500 మంది విద్యార్థులకు మూడు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.

AI, క్లౌడ్ కంప్యూటింగ్‌పై శిక్షణ

'ఉడాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా



డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు. పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వాకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

'నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం'.. కాంగ్రెస్ ఎంపీల సంచలన కామెంట్స్

రంగారెడ్డి, సెప్టెంబర్ 19: జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్‌కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్‌ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. ఫాంహౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని మల్లు రవి అన్నారు.



ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారు: చామల

ఫాంహౌస్ దగ్గరకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు. అసలు ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ ఎగరవేస్తే రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టారని మండిపడ్డారు. కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్‌రెడ్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. కేటీఆర్ సతీమణి శైలిమ పేరుతో ఇక్కడ భూమి ఉందన్నారు. కేటీఆర్ అత్త పేరుపై కూడా భూములు ఉన్నాయని చెప్పారు. ఈ భూములన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత

జన్వాడ ఫాంహౌస్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫాంహౌస్ భూములను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతల బృందాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని పక్కకు నెట్టేశారు. ఈ క్రమంలో హైటెన్షన్ నెలకొంది.

కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్

ఢిల్లీ, సెప్టెంబర్ 19 : మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.



ఆ భూములు కేసీఆర్ కుటుంబానికి ఎలా వచ్చాయి..

ఇన్ని వందల ఎకరాల భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆ భూములు వారివి అయితే పేపర్లు చూపించాలని సవాల్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, దళితులకు సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని తెలిపారు. 22ఏ పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల నేతలు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం విచారణపై సీబీఐకి లేఖ రాశామని, విచారణ ఎందుకు చేయడం లేదో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చెప్పాలని సవాల్ చేశారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ డీసీసీలు, కార్పొరేషన్, పదవులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

మహాగణపతికి మహేశ్ గౌడ్ ప్రత్యేక పూజలు..

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండాలని భగవంతుడిని ప్రార్థించానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

వనస్థలిపురంలో ఓ పాల వ్యాపారి దారుణ హత్య

హైదరాబాద్, సెప్టెంబర్ 18: హైదరాబాద్ నగరంలో తెల్లవారుజామునే దారుణం చోటుచేసుకుంది. వనస్థలిపురం సమీపంలో ఓ పాల వ్యాపారి దారుణ హత్యకు గురికావడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వనస్థలిపురం ఎన్‌జీవోస్ కాలనీ బస్‌స్టాప్ సమీపంలో పాల వ్యాపారం చేసుకుంటున్న భుజంగరావు (60) అనే వ్యక్తిపై గుర్తుతెలియని దుండగులు అకస్మాత్తుగా దాడి చేసి కత్తితో నరికి హత్య చేశారు. తన టూవీలర్‌పై వెళ్తుండగా శుక్రవారం ఉదయం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు టార్గెట్ చేసి మోడపై కత్తితో నరకడంతో తీవ్ర రక్తస్రావమై భుజంగరావు మృతిచెందాడు. అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే నిజామాబాద్‌లో యూట్యూబర్ వైష్ణవి భర్తను ఆమె సోదరుడు కత్తితో నరికి దారుణంగా హత్య చేసిన 24 గంటల్లోనే హైదరాబాద్ నగరంలోనూ అలాంటి తరహాలోనే హత్య జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.

జెన్ జీ లక్ష్యంగా యువ వికాసం

వరంగల్, సెప్టెంబర్ 19: తెలంగాణ రాజకీయాల్లో నిరుద్యోగ అంశం ఎప్పుడూ ప్రధాన అంశమే. అధికారంలోకి రావడానికి ముందు యువతను ఆకర్షించేందుకు ఇచ్చిన హామీలు, ఆ తర్వాత వాటి అమలులో జాప్యం ప్రభుత్వాల పట్ల తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తుంటాయి. సరిగ్గా ఇదే కోణంలో రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్న ఈ ఫైలు గత కొన్ని నెలలుగా కార్యరూపం దాల్చకపోవడం అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా పెద్ద తలనొప్పిగా మారింది.స్వశక్తితో యువత వ్యాపారాలు చేసుకునేలా ఆర్థిక చేయూతనందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్కీమ్‌ను తెరపైకి తెచ్చింది. 6 వేల కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపులతో, హైదరాబాద్‌లో భారీ హోర్డింగులతో చేసిన ప్రచారం యువతలో భారీ ఆశలను రేకెత్తించింది. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి నిధుల కొరత, సిబిల్ స్కోర్ నిబంధనలు, బ్యాంకర్ల ఉదాసీనత వంటి కారణాలతో ఈ స్కీం నిలిచిపోయింది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యేల జోక్యం, సిఫార్సుల పర్వం



నడుస్తోందన్న ఆరోపణలు ప్రభుత్వ నైతికతను ఇరుకున పెట్టాయి.మాటిచ్చి అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఈ పథకం నిలిచిపోవడం బలాన్ని చేకూర్చింది. యువ శక్తి ఎటుపోయింది? అంటూ ప్రతిపక్షాలు ప్రతి వేదికపై నుంచి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న తరుణంలో, ప్రభుత్వం పట్ల యువతలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లారాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడింది.రాజకీయ విమర్శల నుంచి తప్పించుకోవడానికి, ముఖ్యంగా భవిష్యత్తు ఎన్నికల్లో కీలకమైన జెన్ జీ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ సర్కార్ ఇప్పుడు మళ్లీ ఈ పథకానికి దుమ్ము దులుపుతోంది. ఇందులో భాగంగానే ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19 నుంచి ఈ పథకం ద్వారా తొలి విడత ఆర్థిక సాయం అందించేలా కసరత్తు జరుగుతోంది. వచ్చిన లక్షలాది దరఖాస్తులను పరిశీలించడం, పారదర్శకత లేకపోతే మళ్లీ విమర్శలు ఎదురుకావడం ప్రభుత్వానికి కత్తి మీద సాములాంటి విషయమే. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఇంటర్వ్యూలు పూర్తి చేసినా, క్షేత్రస్థాయిలో అమల్లో స్పష్టత కొరవడింది.హామీల అమలు విషయంలో ఎదుర్కొంటున్న వ్యతిరేకతను తిప్పకొట్టేందుకు, ప్రజా వ్యతిరేకతను తగ్గించుకునేందుకు ఈ డ్యామేజ్ కంట్రోల్ అవసరమని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నవంబర్ 19 నాటికి నిజంగానే నిరుద్యోగుల ఖాతాల్లో సబ్సిడీ రుణాలు జమ అవుతాయా? లేక ఇది మరోసారి రాజకీయ మైలేజ్ కోసం చేస్తున్న కాలయాపన ప్రకటన మాత్రమేనా అనేది వేచి చూడాలి.

ఆ 9 మంది సేఫేనా..

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై పదో షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తించేలా తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. దానం పార్టీ మారడానికి ఆధారాల్లేవన్న స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు రద్దు చేసింది. అయితే, ఈ తీర్పు రాగానే బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌లోకి వెళ్లిన మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలపై కూడా ఇదే రీతిలో అనర్హత వేటు పడుతుందని ప్రచారం ప్రారంభించాయి. కానీ చట్టపరమైన నిబంధనలు, సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తే.. దానం కేసు పూర్తిగా భిన్నమైనదని, మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలకు ఇప్పట్లో ఎలాంటి చట్టపరమైన ముప్పు లేదని స్పష్టమవుతోంది.ఈ కేసులో దానం నాగేందర్ చట్టపరంగా దొరికిపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ బి-ఫామ్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడమే. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఖ) ప్రకారం.. ఒక పార్టీ టికెట్‌పై గెలిచిన ప్రజాప్రతినిధి తన ప్రవర్తన ద్వారా లేదా చర్యల ద్వారా సదరు పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా త్యజించినట్లు నిరూపితమైతే అనర్హత వర్తిస్తుంది. దానం నాగేందర్ ప్రత్యక్షంగా మరో పార్టీ తరఫున అధికారికంగా నామినేషన్ వేసి, బి-ఫామ్ సమర్పించడమే ఆయన ఫిరాయింపునకు తిరుగులేని సాక్ష్యంగా మారింది.అయితే, కాంగ్రెస్ వైపు వెళ్లిన మిగిలిన 9 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి దానం నాగేందర్ కేసుతో ఏమాత్రం పోల్చలేము. వారు ఏ రాజకీయ పార్టీలోనూ అధికారికంగా చేరినట్లు దస్తావేజులు, బి-ఫామ్‌లు లేవు. కేవలం కాంగ్రెస్ నాయకులను కలవడం, పార్టీ



కండువాలు కప్పుకోవడం లేదా వేదికలపై వేదుకల్లో పాల్గొనడం వంటి అంశాలు న్యాయస్థానాల్లో చట్టబద్ధమైన పార్టీ ఫిరాయింపు కిందకు రావని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు స్పష్టం చేస్తున్నాయి. ఫోటోలు, పేపర్ క్లిప్పింగులు చట్టపరమైన ఆధారాలు కావని, అసెంబ్లీ రికార్డుల్లో వారంతా ఇప్పటికీ బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నారనే సాంకేతిక అంశం వారిని రక్షిస్తోంది.చట్టసభల పరిధిలో స్పీకర్ అధికారాలకు న్యాయస్థానాల విచారణ పరిధికి మధ్య ఉన్న వ్యత్యాసం కూడా మిగిలిన ఎమ్మెల్యేలకు లబ్ధి చేకూరుస్తోంది. స్పీకర్ ట్రైబ్యునల్ ముందు విచారణ సాగుతున్నప్పుడు, స్పష్టమైన ఆధారాలు ఉంటే తప్ప కోర్టులు నేరుగా అనర్హతను ప్రకటించవు. ప్రతి కేసునూ విడివిడిగా విచారించి, తగిన ఆధారాలను బేరీజు వేయాల్సి ఉంటుంది. మిగిలిన 9 మంది విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి అధికారిక నామినేషన్ లేదా దస్తావేజు ఆధారాలు లేకపోవడంతో వారిపై అనర్హతా పడే అవకాశం ఉండదు. అందుకే బిఆర్ఎస్ నేతలు మీడియా వేదికగా విమర్శలు చేస్తూ బెదిరింపులకు దిగుతున్నప్పటికీ, మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలు , కాంగ్రెస్ నాయకత్వం ఈ పరిణామాలను పూర్తిగా లైట్ తీసుకుంటున్నాయి.ఈ ఎనిమిది మందిలో ఒకరు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాంపులో చేరిపోయారు.అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్‌పై గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో హస్తం పార్టీ గూటికి చేరారు. అంతటితో ఆగకుండా ఏకంగా సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా బరిలోకి దిగారు. ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే మరో పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని పిటిషనర్లు హైకోర్టులో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ అంశాన్ని అత్యంత కీలకమైన పరిణామంగా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది.చట్టపరంగా దానం పార్టీ మారలేదంటూ గతంలో అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం స్పీకర్ నిర్ణయాన్ని తప్పుపట్టింది. సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడాన్ని , ఇతర పరిణామాలను ఆధారంగా చేసుకుని ఆయనపై అనర్హత వేటు వేసింది హైకోర్టు.

రంగంలోకి దిగిన అధికారులు..

ఫాంహౌస్ లెక్కలు తేల్చేస్తారా...?

హైదరాబాద్, సెప్టెంబర్ 19: తెలంగాణ రాజకీయాల్లో ఏళ్ల తరబడి ఒక మిస్టరీగా, అధికార కేంద్రానికి ప్రతిరూపంగా నిలిచిన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కాంపౌండ్ ఇప్పుడు చట్టపరమైన, పరిపాలనాపరమైన చక్రబంధంలో చిక్కుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన 30 రోజుల డెడ్‌లైన్ ప్రకటన ఊరికే కాదని నిరూపిస్తూ, రెవెన్యూ యంత్రాంగం వేగంగా ఆచరణలోకి దిగింది. మార్కుక్ తహశీల్దార్ కార్యాలయంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో సర్వేయర్లు, రెవెన్యూ ఉన్నతాధికారులు అత్యవసర సమీక్ష నిర్వహించి, ఫామ్‌హౌస్ పరిధిలోని పాత పహాణీలు, భూముల క్రయవిక్రయాల రికార్డులను క్షుణ్ణంగా తవ్వితీస్తున్నారు.ఈ గ్రౌండ్-లెవల్ ఆపరేషన్ అంతిమ లక్ష్యం.. ఫామ్‌హౌస్ కాంపౌండ్ వాల్ లోపల ఉన్నది కేవలం కేసీఆర్ చెబుతున్న పట్టా భూములు మాత్రమేనా లేక దళితులకు కేటాయించిన సీలింగ్, అసైన్డ్, ప్రభుత్వ కాలువల స్థలాలు ఏమైనా ఆక్రమణకు గురయ్యాయా అనే నిర్దిష్టమైన ప్రశ్నలకు చట్టబద్ధమైన సమాధానాలు రాబట్టడమే. క్షేత్రస్థాయి డిజిటల్ ల్యాండ్ సర్వే చేపట్టడానికి ముందు చట్టపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు, భూ సర్వే నిబంధనల ప్రకారం భూ యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేయడానికి అధికారులు లీగల్ కసరత్తు పూర్తి చేస్తున్నారు. అతి త్వరలోనే కేసీఆర్‌తో పాటు సంబంధిత ప్రతినిధులకు ఈ అధికారిక నోటీసులు అందనున్నట్లు సమాచారం.ఈ పరిణామం రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న ఆపరేషన్‌ను కేవలం రాజకీయ విమర్శల స్థాయి నుంచి రెవెన్యూ రికవరీ స్థాయికి తీసుకెళ్లింది. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు చూపించడమే కాకుండా, నెల రోజుల గడువు పెట్టి సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను బాధ్యుడిని చేయడంతో అధికారులు ఏమాత్రం ఉపేక్షించకుండా ఫైల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. సర్వే



నిర్వహణ సమయానికి భూ యజమానులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే కొలతలు వేయాలని భావిస్తుండటంతో, ఎర్రవల్లి పరిసరాల్లో మునుపెన్నడూ ఉత్కంఠ వాతావరణం నెలకొంది.ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసీఆర్‌ను రాజకీయంగా నిరోధించలేక, కాంగ్రెస్ ప్రభుత్వం పాత కక్షలతోనే నోటీసులు, విచారణల పేరుతో హడావుడి చేస్తోందని మండిపడుతున్నాయి. గత పదేళ్లలో లేని భూ సమస్యలు ఇప్పుడు కొత్తగా ఎలా ఊడిపడ్డాయని, ఇది తమ అధినేత మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు అధికార పక్షం ఆడుతున్న కక్షసాధింపు నాటకమని విమర్శిస్తున్నాయి. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై బురదజల్లడం కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని గులాబీ నేతలు స్పష్టం చేస్తున్నారు. 30 రోజుల కాలమితిలో రెవెన్యూ యంత్రాంగం ఇచ్చే డిజిటల్ సర్వే నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలకు దిగుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణలో ఉన్నట్లు సర్వేలో తేలితే, వాటిని స్వాధీనం చేసుకుని దళితులకు పంపిణీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్ నెరవేరుతుందా లేదా ఈ వివాదం సుదీర్ఘ న్యాయపోరాటానికి దారితీస్తుందా అనేది రాబోయే కొద్ది రోజుల్లో తేలనుంది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి..



మేడ్చల్:మీర్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ పై శామీర్ పేట వైపు నుండి కీసర వెళు తుండగా వెనకాల నుండి కారు ను లారీ ఢీ కొట్టింది. ప్రమాదం లో అక్కడిక్కడే ఇద్దరు మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రి లో మరొకరి మృతి చెందారు. ..

వైన్ షాపు లో అగ్ని ప్రమాదం

రంగారెడ్డి:రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని జై భవాని వైన్స్ లో అగ్ని ప్రమాదం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న కందుకూరు పోలీసులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది చేరుకొని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే మంటలు దాటికి వైన్ షాప్ లో మద్యం ఇతర సామాగ్రి భారీగా దద్దమయిద్ధి తెలుస్తుంది జరిగిన ఆస్తి నష్టం ఎంత అన్నది అధికారులు పరిశీలన అనంతరం తెలుస్తుంది. అగ్ని ప్రమాదం అసలు కారణమేంటి షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందా వైన్స్ లో ఎంత మేరా నష్టం వాటిల్లింది అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...

రైతుల వ్యవసాయానికి 24 గంటలు

నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలి

ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించాలి

ఆమనగల్లు మండల సర్వసభ్య సమావేశంలో సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

ఆమనగల్లు, సెప్టెంబర్ 19(స్మై న్యూస్):రైతన్నలకు వ్యవసాయానికి 24 గంటల కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసి ఆదుకోవాలని ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శనివారం అమంగల్ మండల పరిషత్ సమావేశ హాలులో మండల సర్వసభ్య సమావేశం ప్రత్యేక అధికారి శోభ రాణి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతన్నలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందించిందని ప్రస్తుత ప్రభుత్వంలో విద్యుత్ సరఫరా కోతలు కారణంగా పాడి రైతులు వ్యవసాయ సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మండలంలోని పోలేపల్లి, సింగంపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల సర్పంచులు సత్యం, వెంకటయ్య మండల సభ దృష్టికి తెచ్చారు. ఆర్టీసీ మేనేజర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించి తనకు వినతి పత్రం అందజేస్తే సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. చింతలపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని ఓ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ యాదయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు' అదేవిధంగా మండలంలో పశు వైద్య అధికారులు సిబ్బంది గ్రామాలకు వస్తే ఆయా సర్పంచ్ లు సమాచారం ఇవ్వాలని పలు సర్పంచులు కోరారు. పశు వైద్యం కోసం వేరే వ్యక్తులు వచ్చి ఇక్కడ వైద్యం చేస్తున్నారని వారిని నివారించేందుకు పశు వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా పామాయిల్ సాగుపై మండలంలోని రైతులకు



అవగాహన కల్పించాలని దానిపై వచ్చే సబ్సిడీ వివరాలు గ్రామాలలో ప్రచారం నిర్వహించి రైతులను చైతన్యం చేయాలని అన్నారు. ఆమనగల్ మండలంలో రేషన్ డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చనిపోయిన వ్యక్తులకు కూడా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డు నుంచి వారి పేరును తొలగించాలని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న వారు పట్టించుకోవడంలేదని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్లు ఆరోపించారు. వెంటనే ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ స్పందించని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి చనిపోయిన వ్యక్తుల పేర్లను రేషన్ కార్డులో వచ్చి తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. కొత్త కుంట తండాలో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని సర్పంచ్ పత్య నాయక్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆమనగల్లు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఏ సమస్య వచ్చినా వారి దృష్టికి తీసుకురావాలని కోరారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి డీజేలు వాడకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని ఇన్స్పెక్టర్ ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు సూచించారు ఎలాంటి ఇబ్బందులు కలిగిన పోలీస్ శాఖ సహకారానికి ముందుంటుందని ఇన్స్పెక్టర్ తెలిపారు. విద్యుత్ శాఖ పై సమీక్ష జరుగుతుండగా ట్రాన్స్ఫార్మర్ రిపేర్ సెంటర్ కు వచ్చినప్పుడు ఉచితంగా సర్వీస్ చేయకుండా మూడు నుంచి ఐదు వేల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వెంటనే అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కరెంట్ అధికారులకు గంప వెంకటేష్ కోరారు. సాయంత్రం వేళలో కరెంటు తీయకుండా విద్యుత్ అధికారులు పాడి రైతులను సహకరించి వారికి కరెంటు అంది ఇవ్వాలని కోరారు. ఆమనగల్లు ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ మూడు ఆరు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని కోరారు. మండలంలోనీ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్ల విద్యార్వత కు సంబంధించిన సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరుగుతున్నాయని సభకు తెలిపారు ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, ఎంపీడీవో జయరామ్ విజయ్, మిషన్ భగీరథ డి ఈ మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డిటి వినోద్, పంచాయతీ కార్యదర్శులు వయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురి మృతి

రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 19



(స్మై న్యూస్) రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందారు. శంషాబాద్‌లోని పాలమాకుల వద్ద కల్వర్టును ఢీకొట్టి ఇన్నోవా కారు బోల్తాపడింది. ప్రమాద ధాటికి ఇన్నోవా నుజ్జునుజ్జయింది. స్పాట్‌లోనే నలుగురు మృతిచెందారు. సమాచారం అందగానే శంషాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో మృతిచెందిన వారంత ఒకే కుటుంబానికి చెందినవారిగా గుర్తించారు. మృతులు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం చౌడూర్ గ్రామానికి చెందిన వారని తెలిసింది వీరిలో కేతవత్ లింబ్య, జమున, కత్రావత్ మానసింగ్, కేతవత్ వాస్రామ్ ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతులు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం మెట్టుగడ్డ తండాలో జరిగిన గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్నారు. అనంతరం శంషాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అశోక్‌కు తీవ్ర గాయాలు కాగా ఆయన పరిస్థితి విషమంగా ఉంది. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఉస్మానియా మార్చురీకి మృతదేహాలను పంపించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సర్కారు బడుల్లో స్వచ్ఛతకు కొత్త ఊపిరి..

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో "స్వచ్ఛ విద్యాలయం" కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 19 (స్మై న్యూస్): విద్యార్థుల ఆరోగ్యం, ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను మెరుగుపరచే లక్ష్యంతో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో "స్వచ్ఛ విద్యాలయం" కార్యక్రమం కొనసాగుతోంది. జెకెఎమ్ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటో ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని టాయిలెట్లను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నారు. చేవెళ్ల, వికారాబాద్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించడంతో పాటు విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొంతమంది యువకులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయి. పాఠశాలల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ చేపట్టిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు ఇది ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి కసరత్తు ప్రారంభం

డీనోవో పద్ధతిలో ఓటర్ల జాబితా

సెప్టెంబర్ 28 నుండి దరఖాస్తు స్వీకరణ

నమోదు గడువు నవంబర్ 6

డిసెంబర్ 30న తుది జాబితా

జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 19(స్మై న్యూస్):మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2027 మార్చిలో ఈ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కానున్న నేపథ్యంలో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. సెప్టెంబర్ 28న ప్రజా ప్రకటన జారీ చేయడంతో పాటు, అక్టోబర్ 15న, అక్టోబర్ 25న వార్తాపత్రికల్లో ప్రజా ప్రకటనను



పునఃప్రచురించనుట్లు తెలిపారు.నవంబర్ 6,2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం నవంబర్ 25, 2026న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు,క్లెయిమ్‌లు,అభ్యంతరాల పరిశీలన అనంతరం డిసెంబర్ 30, 2026న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈసారి ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందిస్తున్నందున,గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా కొత్తగా ఫారం--18 దరఖాస్తు సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.అర్హత కలిగిన పట్టభద్రులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఫారం--18లో ఆధార్ నంబర్ ఇవ్వడం తప్పనిసరి కాదని,అది పూర్తిగా స్వచ్ఛందమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆధార్ నంబర్ ఇవ్వలేదనే కారణంతో దరఖాస్తును తిరస్కరించరాదని తెలిపారు. ఆధార్ వివరాల గోప్యతను కాపాడుతూ,నిబంధనల ప్రకారం వివరాలను భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలు,విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలి...

తాడూరు సెప్టెంబర్ 19 (స్మై న్యూస్) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సమస్యలు పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 24 గ్రామాలు వీటి పరిధిలో సుమారు 38,375 మంది ప్రజలు నివసిస్తున్నారని వీరి ఆరోగ్యాన్ని కాపాడవలసిన ఆరోగ్య కేంద్రం సమస్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలతో పాటు అనేక ఆపరేషన్లు జరిగాలని కానీ నేడు కనీస వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇక్కడ విధులలో ఉన్న పీహెచ్ అండ్ కృపమాను డిప్యూటేషన్ పై పంపించారని వెంటనే దాని రద్దు చేసి ఇక్కడ విధులలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న హెల్త్ సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలని సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు మరమత్తులను పూర్తిచేసి సౌకర్యాలు కల్పించాలని కోరారు ప్రత్యేకంగా మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని ఆవరణలో పరిశుభ్రం ఉండేలా కార్యక్రమాలు రూపొందించాలని కోరారు



లో-వోల్టేజీకి ఇక చెక్...



రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌లు ఏర్పాటు

రాయికల్,సెప్టెంబర్19,(స్మై న్యూస్): –పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో–వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌లు ఏర్పాటు చేసినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ తెలిపారు. గృహజ్యోతి పథకం కింద అర్హులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఈ పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.మైతాపూర్--రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తయ్యాయని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను పూర్తి చేస్తామని చెప్పారు. అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కొత్త పనులకు కూడా మార్గం సుగమం చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు తెల్ల కుసుమ విత్తనాలు పంపిణీ చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 19 (స్మై న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాలకు చెందిన రైతులకు తెల్ల కుసుమ విత్తనాలను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాలకు చెందిన రైతులకు అవసరమైన తెల్ల కుసుమ విత్తనాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించుకుని మంచి దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలే యాదయ్య కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రైతు అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలి...



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (స్మై న్యూస్) జిల్లా కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై విచారణ జరిపి వాటిని సీజ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులను పుట్టగొడుగుల ప్రారంభిస్తూ నిబంధనలు పాటించకుండా ప్రజల రక్తం పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలో వెలసిన ఒక ప్రైవేటు న్యూరో ఆసుపత్రి కిఎలాంటి అనుమతులు లేవని విమర్శించారు వెంటనే అధికారులు తనిఖీ చేసి అత్యధికంగా వసూలు చేస్తున్న ఓపిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అక్రమార్చనే ధ్యేయంగా ప్రజల రోగాలను ఆసరా చేసుకుని జిల్లా అధికారులు అందదండలతో వాటిని నిర్వహిస్తున్నారని వెంటనే వాటిని సీజు చేయకపోతే ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శివశంకర్ ఉపాధ్యక్షుడు రవి కుర్మయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

మున్సిపాలిటీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత:ఎంఎల్ఎ



ఆమనగల్లు, సెప్టెంబర్ 19(స్మై న్యూస్):కల్వకుర్తి నియోజకవర్గ మున్సిపాలిటీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కల్వకుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో రెండు కోట్ల నిధులతో పలు వార్డుల లో సీసీ రోడ్డు నిర్మాణాల పనులను మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, వైస్ ఛైర్మన్ తల్లోజు గీత, స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ ఎ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ , వైస్ చైర్మన్ గీత,కమీషనర్ రాఘవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, బ్లాక్ మండల అధ్యక్షుడు నరసింహ, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శివలింగం కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ రెడ్డి, పాపిశెట్టి రాము,వెంకటయ్య, ఆంజనేయులు,రమేష్, మహేష్, జగన్,అనూష శ్రీశైలం , కోఆప్షన్ సభ్యులు ఖాదర్, అల్లాజీ గౌడ్, కండె భాస్కర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైత్రి హాస్పిటల్ నందు
అన్నప్రసాద వితరణ



మహబూబాబాద్,సెప్టెంబర్ 19(స్మైన్యూస్) సెప్టెంబర్ 19:గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మైత్రి హాస్పిటల్ డాక్టర్ బాలు నాయక సుచిత్ర ఆధ్వర్యంలో వినాయక విగ్రహానికి గత ఐదు రోజులుగా పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు నాయక్ సుచిత్ర మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని ఏర్పాటుచేసి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పర్యావరణం కాపాడాలని వారు తెలిపారు ప్రతి సంవత్సరం మైత్రి హాస్పిటల్ నందు మట్టి వినాయకుని ఏర్పాటు చేసి మహబూబాబాద్ ప్రజలు సుఖశాంతాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పూజ చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరన్న ,డాక్టర్ కుమార్ స్వామి,, డాక్టర్ రమేష్, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి,, డాక్టర్ రాంరెడ్డి,మరియు మైత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నీరు లేక ఎండిపోయిన రహదారి మొక్కలు



జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 19(స్మైన్యూస్): గద్వాల పట్టణంలోని నంది అగ్రహారం రోడ్డు మధ్యలో గల మొక్కలు నీరు లేక ఎండిపోయాయి. కృష్ణవేణి విగ్రహం నుండి నది అగ్రహారం వరకు వెళ్లే రోడ్డులో దాదాపు 100 మొక్కలు ఎండిపోయినట్టు తెలిసింది. మున్సిపల్సక వారు ప్రతిరోజు నీరు పోయాల్సి ఉండగా వాటిని పట్టించుకోకపోవడంతో చెట్లు ఎండిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చెట్లు ఎండిపోకుండా చూడాలని ప్రతిరోజు నీరు పట్టాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి రామన్ గౌడ్ మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నారాయణపేటసెప్టెంబర్19స్మైన్యూస్:నారాయణపేట రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారి ప్రసాదరావు శనివారం విడుదల చేశారు.ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి1గంటల వరకు నామినేషన్ల స్వీకరణ 25న నామినేషన్ల పరిశీలన ఉంటుందని తెలిపారు.26న ఉదయం 10 నుంచి 1గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు.3 గంటల తర్వాత అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు.అభ్యర్థుల మధ్య పోటీ లేకుంటే అభ్యర్థుల సంఖ్య 15 మంది లోపు ఉంటే ఏకగ్రీవంగా ఫలితాలను ప్రకటిస్తామన్నారు.15 కు మించి అభ్యర్థులు పోటీలో ఉంటే అక్టోబర్4 న ఉదయం 8 నుంచి 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు.ఆ వెంటనే ఓట్ల లెక్కింపు జరుగుతుందనీ ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

ఆకుతోటపల్లి అక్రమ క్రషర్, మైనింగ్ రద్దు చేయాలి...



అమనగల్లు, సెప్టెంబర్ 19(స్మైన్యూస్):అమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న క్రషర్, మైనింగ్ కార్యకలాపాలను వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలని, గ్రామాన్ని రక్షించాలని కోరుతూ శనివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామ సమీపంలో మైనింగ్, క్రషర్ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు ప్రజల ఆరోగ్యం, జీవన పరిస్థితులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు కొనసాగితే అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మైనింగ్ కారణంగా ఏర్పడుతున్న దుమ్ము, శబ్ద కాలుష్యం, రహదారులపై భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణకు, గ్రామ ప్రజల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాకు గ్రామస్తులు, యువకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను తెలియజేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

నస్తీపూర్ అంగన్వాడీలో పోషకాహార వారోత్సవాలు



హత్నూర సెప్టెంబర్ 19: (స్మైన్యూస్): మండలంలోని నస్తీపూర్ గ్రామంలో శనివారం నాడు అంగన్వాడీ కేంద్రం లో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆరోగ్యకరమైన బలవర్ధకమైన నాణ్యతతో కూడిన ఆహారాన్ని ఇవ్వడం వలన పిల్లల్లో ఎదుగుదల సరిగా ఉంటుందన్నారు. మంచి విద్యతో పాటు మంచి ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదయ్య,ఉప సర్పంచ్ మహేందర్,ఎఎన్ఎం రాదాబాయి, అంగన్వాడీ టీచర్ విజయ, ఆశాకార్యకర్త నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,బాలప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతికి కారణమైన అధ్యాపకులను తొలగించాలి...

కదం తొక్కిన విద్యార్థులు

నిర్బంధించిన అధికారులు నేతల అరెస్టు.



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19(స్మై న్యూస్) జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జినుకుంట గ్రామానికి చెందిన భరత్ మృతికి ఆధ్యాపకుల వేధింపులే కారణమని విద్యార్థులు విద్యార్థి సంఘాల తో పాటు పలు పార్టీల నాయకులు శనివారం ఆందోళనకు దిగడంతో ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ సిఐ అశోక్ రెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డి ల నేతృత్వంలో పోలీసులు భారీగా అక్కడికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు విద్యార్థులు ఆందోళనకు రోడ్ ఎక్కకుండా అధికారులు నిర్బంధించారు ఈ సందర్భంగా అరెస్టు చేసి విధులనుండి టర్మినెంట్ ఉద్యమాన్ని ఆపేది లేదని విద్యార్థి సంఘాల నాయకులు పట్టుబట్టారు దీంతో పోలీసులకు వారికి వాగ్వివాదం చోటు చేసుకోవడంతో బి.ఆర్.ఎస్.వి నాయకులను తెలకపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతికి కారణమైన వారిని శిక్షించాలని బి ఆర్ ఎస్ వి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలతో పాటు బహుజన సమాజ్ పార్టీ ఆందోళనకు దిగారు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టగా బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడంతో వారిని అరెస్టు చేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి జిల్లా సమన్వయకర్త విష్ణు సాగర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరించవలసింది పోయి పోలీసులను అడ్డం పెట్టుకొని తమను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని దొంగలను శిక్షించిన విధంగా పోలీసులు తమను తెలకపల్లి పోలీస్ స్టేషన్కు తరలించడం అప్రజా స్వామికమని మండిపడ్డారు. గురుకులాలలో విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారని విద్యార్థులకు రక్షణ కల్పించి వేధింపులు అరికట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ అఖిల్ గౌడ్ బాలు జానకిరామ్ ప్రశాంత్ కుమార్ రాకేష్ శివ శంకర్ లక్ష్మణ్ నాయక్ జాకీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను సందర్శించి సంఘటన వివరాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు బోనాశ్రీ రామచందర్ పార్లమెంటు ఇంచార్జ్ కళ్యాణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్ తెలుసుకొని ఆధ్యాపకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలలో పేద విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని వారి ప్రాణాలతో చెలగాటమాడడం సరికాదని వెంటనే అలాంటి వారిని విధుల నుండి తొలగించి కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా ఉన్నతాధికారులు వెంటనే గురుకులాన్ని సందర్శించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికార పార్టీ నేతలు నిందితులను కాపాడేందుకు కృషి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు లెక్చరర్ లు ప్రభాకర్ రెడ్డి శంకర్ లను తొలగించాలని విద్యార్థులను తీవ్రంగా చితకబాదడం వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డారని కళాశాలకు రావాలంటేనే ఆందోళన చెందే పరిస్థితులలో విద్యార్థులు ఉన్నారని అన్నారు గురుకులాలలో కనీస వసతులు కల్పించాలని విద్యార్థులకు భద్రత తో పాటు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రిన్సిపాల్ కవిత నిర్లక్ష్యం వల్లే లెక్చరర్లు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే ఆర్సి శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీహర్ష ముదిరాజ్ రాములు రాముడు ఆంజనేయులు అర్జున్ మహేష్ యాదవ్ శ్రీనివాసులు మల్లేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకొని వేధింపులకు పాల్పడిన ప్రభాకర్ రెడ్డి శంకర్లను తక్షణమేంట్ చేయాలని ప్రిన్సిపాల్ ను బదిలీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డిమాండ్ చేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12న కళాశాల నుండి గ్రామానికి వెళ్ళిన భరత్ మానసిక ఆవేదనకు గురయ్యారని 15న మళ్లీ లెక్చరర్లు విద్యార్థిని పాఠశాలకు పంపించాలని ఫోన్ చేయడం ద్వారా మనస్థాపానికి గురై ఇంటికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. గురుకులంలో విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని నాసి రకంఆహారంతో పాటు ప్రతి చిన్న విషయానికి చితకబాదుతున్నారని వేధింపుల తాళలేకనే కళాశాలకు వెళ్తే మళ్ళీ బాధిస్తారని ఉద్దేశంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ శివప్రసాద్ వాసు శివ గణేష్ అజయ్ విజయ్ రాకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

కొండారెడ్డిపల్లి చెరువు వద్ద
గణేష్ నిమజ్జన భద్రతా ఏర్పాట్ల పరిశీలన

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి:- కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట సెప్టెంబర్ 19: (స్మైన్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, విగ్రహాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకుతావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు.కొండారెడ్డిపల్లి చెరువులో ప్రస్తుతం నీటి మట్టం తక్కువగా ఉన్నం దున నిమజ్జనం సమ యంలో భక్తులు ప్రమాద వశాత్తు చెరువులోకి వెళ్ల కుండా చెరువు అంచు వరకు అవసరమైన బారికే డింగ్, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు/పుట్టీలు, ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.చెరువులోకి ఎవరూ వెళ్ల కుండా పోలీసు సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ చేప ట్టాలని, ప్రమాదకర ప్రాంతా లను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా నిమజ్జ నం జరిగే అవకాశం ఉన్నం దున చెరువు పరిసరాల్లో తగినంత విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనానికి వచ్చే వాహనాలు, భక్తుల రద్దీతో ట్రాఫిక్కు అంతరా యం కలగకుండా ముంద స్తుగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించి, అత్యవసర పరిస్థితుల్లోఅంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొండారెడ్డిపల్లి చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున 15 అడుగులకు పైగా ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయ కుండా కృష్ణా నది లేదా అధికారులు గుర్తించిన ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. అలాం టి విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకు లకు ఇబ్బందులు కలగ కుండా రూట్, ట్రాఫిక్, పోలీ సు బందోబస్తు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయా లని ఆదేశించారు.నిమజ్జన ప్రాంతంలో భక్తులకు తాగునీరు, పారి శుద్ధ్య, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పని చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.గణేష్ నిమ జ్జనం ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్,



వైద్య, అగ్నిమా పక, నీటిపారుదల తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో పనిచేసి నిమ జ్జన కార్యక్రమాన్ని ప్రశాం తంగా, సురక్షితంగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు నిమజ్జ న ఏర్పాట్లకు సంబంధిం చిన వివరాలను కలెక్టర్, ఎస్పీకి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్, డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జులైవాడ ప్రభుత్వ పాఠశాలలో
స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం

హనుమకొండ సెప్టెంబర్19 స్మై న్యూస్ :జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ (విద్యార్థి నాయకుల) ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి స్టూడెంట్ కౌన్సిల్ కు ఎన్నికైన విద్యార్థినీ,విద్యార్థులకు బాధ్యతలు అప్పగిస్తూ అధికారిక బ్యాడ్జీలు, స్కార్ఫ్లను అందించారు. పాఠశాల హెడ్ బాయ్ గా ఎస్. మనోజ్ కుమార్ , హెడ్ గర్ల్ గా జి. సనా, స్పోర్ట్స్ కెప్టెన్ గా కే. సోమేశ్వర్, డిప్యూటీ హెడ్ బాయ్ గా డి. పూర్ణచందర్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా పి.వైష్ణవి, స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ గా ఎస్. ప్రభాస్ లతో హెచ్ఎం ప్రమాణ స్వీకారం



చేయించారు.ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, పాఠశాల నిబంధనలకు కట్టుబడి ఉంటామని, క్రమశిక్షణతో పాటు పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించడానికే స్టూడెంట్ కౌన్సిల్ను ఏర్పాటు చేశామని చెప్పారు. చదువుతో పాటు నాయకత్వ నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారని ఆయన ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు నూతన నాయకులను అభినందిస్తూ, వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రోటెమ్ స్పీకర్ గా జంగిలి వెంకటేశ్వర్రావు,పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

రైతులకు సంఘీభావం తెలిపిన భారతీయ జనతా పార్టీ ..

జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 19(స్మైన్యూస్):ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువకు నీరు వదలాలని జూరాల డాం వద్ద నిర్వహిస్తున్న రైతుల ధర్నాకు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి అదేను సారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు రైతులకు సంఘీభావం తెలిపి వెంటనే కుడి కాలువకు నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్ అయ్యా, బిజెపివైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులుహన్మంత రాయ, రజక నరసింహ,మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు, మోహన్ రెడ్డి, రైతులు తదితరులు హాజరయ్యారు..



గౌతమ్‌పూర్‌లో సర్ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ

తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష
చుంచుపల్లి తహసీల్దార్ నాగరాజు హెచ్చరిక

చుంచుపల్లి సెప్టెంబర్ 19(స్మై న్యూస్):చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్) నాగరాజు, బూత్ స్థాయి అధికారులు ఆర్ ఐ రాములు బిఎల్ఓలు పద్మ రాజేశ్వరి మస్తాన్ పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియలలో ప్రజలందరూ సరైన వివరాలు మాత్రమే అందించాలని కోరారు. విధుల్లో ఉన్న అధికారులకు అసత్య వివరాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.?భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 217 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు లేదా అధికారులకు తప్పుడు సమాచారం అందించడం క్రిమినల్ నేరమని, దీనికి జైలు శిక్ష విధించబడుతుందని స్పష్టం చేశారు.?ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 (సెక్షన్ 31) ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్చడం లేదా తొలగించడాలకు సంబంధించి ఎలాంటి అసత్య ప్రకటనలు చేసినా జైలు శిక్ష లేదా జరిమానా, లేదా రెండూ





విధించబడతాయని హెచ్చరించారు.?జతపరచాల్సిన ధ్రువీకరణ పత్రాల జాబితా దరఖాస్తుదారులు తమ స్వయం ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టెడ్) ప్రతులతో పాటు, అవసరమైన చోట తల్లిదండ్రుల ధృవీకరణ పత్రాల నకళ్లను జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగి గుర్తింపు కార్డు లేదా పింఛను ఉత్తర్వు.?జూలై 1, 1987 కంటే ముందు ప్రభుత్వం, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాశా కార్యాలయం, భారతీయ జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు.?సమర్థ అధికారిచే జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రం.పాస్‌పోర్ట్.?గుర్తింపు పొందిన బోర్డులు లేదా విశ్వవిద్యాలయాలు జారీ చేసిన పదవ తరగతి/విద్యార్హత ధ్రువీకరణ పత్రం.?సంబంధిత ప్రభుత్వ అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం.?అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం.?అధికార యంత్రాంగం జారీ చేసిన బీసీ/ఎస్సీ/ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు.?జాతీయ పౌర పట్టిక నమోదు ప్రతులు (అందుబాటులో ఉన్న చోట).?స్థానిక అధికారులు తయారు చేసిన కుటుంబ రిజిస్టర్ (కుటుంబ నమోదు పుస్తకం).?ప్రభుత్వం కేటాయించిన భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రం.?ఆధార్ సమర్పణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రత్యేక ఆదేశాలు/మార్గదర్శకాలు వర్తిస్తాయి.?.?ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సోమేశ్వర్ బండ మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన MJPVC నాయకులు



మక్తల్ సెప్టెంబర్ 19(స్మై న్యూస్)సోమేశ్వర బండ గ్రామం మక్తల్ మండలం నారాయణ పేట జిల్లా పరిధిలో ఉన్న సోమేశ్వర్ బండ గ్రామంలో ఉండే మండల ప్రాథమిక పాఠశాలను వీజ్రోఎజ నాయకులు సందర్శించడం జరిగింది పాఠశాలకు సరైన సమయానికి ఉపాధ్యాయులు రావాలి అని సూచించారు అలాగే పిల్లలను ఇన్ టైమ్ వరకు బయటకు పంపరాదు అని అన్నారు పంటపొలాల వైపు పంపరాదు అని విశాసర్పలు బారిన పడకుండా చూడాలి అలాగే పిల్లలకు సరైన నీటి వసతి ఏర్పాటు చేయాలనీ పాఠశాల యాజమాన్యంకు వీజ్రోఎజ నాయకులు సూచించారు మెనూ బోర్డు తప్పకుండ పాటించాలి అని అలాగే సమాచార హక్కు చట్టం 2005 బోర్డు ఏర్పాటు చేయాలి అని అన్నారు అనంతరం ప్రధానోపాధ్యాయులు బానూతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం గురించి మరియు పాత భవనం డిస్మాంటిల్ గురించి మరియు మూత్ర శాలలు ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది అని వీజ్రోఎజ నాయకులు తెలియచేసారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాను కొత్తపల్లి విజయ్ కుమార్ వీజ్రోఎజ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు మందిపల్ యాంకే పద్మ వీజ్రోఎజ మక్తల్ అసెంబ్లీ మహిళ విభాగం అధ్యక్షురాలు కొత్తపల్లి ఖ ఆంజనేయులు వీజ్రోఎజ మగనూర్ మండల అధ్యక్షులు ఖఎ నరసింహ వీజ్రోఎజ వ్యవస్థపాక అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలతో రైతులను ఆదుకోవాలి

ఎంపీ డీకే అరుణ



గద్వాల జోగులాంబ టౌన్ సెప్టెంబర్ 19 (స్మైన్యూస్) పంటలను కాపాడేందుకు తక్షణమే జూరాల ఆయకట్టుకు నీరు అందించాలని ఎంపీడీకే అరుణ డిమాండ్ చేశారు శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చారవాణి ద్వారా కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల వ్యవసాయ పొలాలకు సాగునీరు అందకపోవడం వల్ల తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వెంటనే నీటిని సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జూరాల ఆయకట్టు ద్వారా గద్వాల ఆత్మకూరు ప్రాంతాలలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రస్తుతం నీరు అందకపోవటం వల్ల రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే నీటిని విడుదల చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కాలయాపన చేస్తే రైతుల పరిస్థితి దారుణంగా ఉందని పంటలు ఎండిపోతే ఆదుకునే వారే లేరన్నారు రైతులు ఎంతో శ్రమకోర్చి పంటను సాగు చేస్తున్నారని అన్నదాతల కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదన్నారు వెంటనే అధికారులతో సమీక్షలు జరిపి పూర్తిస్థాయిలో నీరు అందేలా ఆదేశించాలని కోరారు

జర్నలిస్ట్ పరిపూర్ణం కు గౌరవ డాక్టరేట్

-పాండిచ్చేరిలోని షణ్ముగ రెసిడెన్సి లో ప్రధానం

- గౌరవ డాక్టరేట్ ను అందించిన మెంబర్ గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ జోన్ బర్గ్ జార్జ్ పీటర్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (స్మై న్యూస్) జిల్లా తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎరుకలి పరిపూర్ణం కు నెంబర్ గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్ జర్మనీ జోహేన్స్బర్గ్ జార్జ్ పీటర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ నువ్వు అందుకున్నారు. శనివారం పాండిచ్చేరిలోని షణ్ముగ రెసిడెన్సి లో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవం కార్యక్రమంలో పరిపూర్ణం ను సన్మానించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.పత్రికా రంగంలో ఉత్తమ కథనాలు అందిస్తూ సామాజిక చైతన్యం కోసం మూఢనమ్మకాలు సాంఘిక వివక్ష తదితర రంగాల పై కథనాలు రాస్తూ సుదీర్ఘ కాలం పాటు పత్రికా రంగంలో విశేష కృషి అందించిన అరుకలి పరిపూర్ణం కు శనివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పరిపూర్ణం తోపాటు దేశవ్యాప్తంగా 26 మందికి గౌరవ డాక్టరేట్ ఇచ్చారు. ఈ సందర్భంగా పీటర్ మాట్లాడుతూ సమాజంలో ఒక రంగంలో విశేష కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలకు యూనివర్సిటీలు సంస్థలు గౌరవ డాక్టరేట్ లను అందజేస్తుందని గుర్తు చేశారు. డాక్టరేట్



పొందిన వారికి ఇకనుండి సామాజిక సేవ లో మరింత బాధ్యత పెరిగిందని అభిప్రాయపడ్డారు. సమాజసేవలో స్వచ్ఛత మానవత్వంలో ముందుండి మనమంతా కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిపిఎం నాయకులు జాన్ వెస్లీ తమ్మినేని వీరభద్రం కూనమనేని సాంబశివరావు హాజరు అయ్యారు. ఇటీవల హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ 11వ వార్షికోత్సవంలో ఉత్తమ వార్తా కథనాలు అందించినందుకు ఉత్తమ అవార్డును అందజేశారు. గతంలోనూ అనేక మార్లు అవార్డులు అందుకున్న విషయం మనకు తెలిసిందే. కర్నూలు జిల్లా కేంద్రంలో 2012 లో అప్పటి విద్యా శాఖ మంత్రి డొక్క మాణిక్య వరప్రసాద్ చేతుల వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డు అందజేశారు. ఆ తర్వాత 2013లో రాజమండ్రిలో మరోసారి వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డును అందుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్నగర్లో రోనాల్డ్ రోజు ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మరోసారి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో వల్లూరి ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మరోసారి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అనుకున్నారు. తాజాగా గౌరవ డాక్టరేట్ పొందడం ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బండ తిరుమలయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు

బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



మక్తల్ సెప్టెంబర్ 19 (స్మై న్యూస్)ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మఖ్తల్ పట్టణ కేంద్రంలో పురాతనమైన బండ తిరుమలయ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బి. కొండయ్య గారు పాల్గొని, శ్రీ నరేంద్ర మోదీ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, బలం, శక్తి, దీర్ఘాయుష్షు కలగాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చేస్తున్న సేవలను మరింత శక్తితో కొనసాగించేలా భగవంతుడు ఆశీర్వదించాలని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పి.కె. నరసింహ గారు, మహేష్ సాగర్, బ్యాటరీ రాజు, రాజా గౌడ్, నాగరాజు గౌడ్, పాలమూరు వెంకటేష్, రమేష్, రంకుల నవీన్, టింగిలి నవీన్, అరవింద్, కల్లూరి నందరాజు, గుంతల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బండి బోల్తా తప్పిన పెను ప్రమాదం

ప్రైవేట్ స్కూల్ బస్సు ఓవర్ స్పీడ్ పై గ్రామస్తుల ఆగ్రహం



ఉట్కూర్ సెప్టెంబర్ 19 (స్మై న్యూస్) ఉట్కూర్ మండల పరిధిలోని ఎడపల్లి గ్రామంలో ప్రైవేట్ పాఠశాల బస్సు వేగంగా రావడంతో ఎదురుగా వస్తున్న ఎద్దుల బండి అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎద్దుల బండి పై ఉన్న రైతు ప్రమాదాన్ని గమనించి బండి పై నుంచి దూకడంతో పెను ప్రమాదం తప్పింది. ఎద్దుల బండి బోల్తా పడినప్పటికీ బస్సు డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయాడని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు బస్సును గ్రామంలో నిలిపివేసి డ్రైవర్ను ప్రశ్నించారు. పాఠశాల యజమాన్యం ఎక్కువ టిప్పులు తిరగాలని ఒత్తిడి చేయడంతో వేగంగా వెళ్లాల్సి వస్తుందని డ్రైవర్ తెలిపినట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో బస్సును గ్రామంలోనే నిలిపివేసిన గ్రామస్తులు పాఠశాల యజమాన్యం గ్రామానికి వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాల వాహనాలపై డ్రైవర్ల పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

24వ స్నాతకోత్సవం...

హనుమకొండ సెప్టెంబర్ 19 2026 స్మై న్యూస్:సెప్టెంబర్ 19--20 తేదీల్లో ఎన్ఐటీ వరంగల్ 24వ స్నాతకోత్సవం -- 1,997 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ 24వ స్నాతకోత్సవాన్ని 2026 సెప్టెంబర్ 19 మరియు 20 తేదీల్లో ఎన్ఐటీ వరంగల్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో నిర్వహించనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ మరియు డాక్టరల్ ప్రోగ్రామ్‌లకు చెందిన మొత్తం 1,997 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.సెప్టెంబర్ 19న ప్రధానంగా అండర్‌గ్రాడ్యుయేట్ పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం చేయనుండగా, సెప్టెంబర్ 20న పోస్ట్‌గ్రాడ్యుయేట్ మరియు పీహెచ్‌డీ పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. రెండు రోజుల కార్యక్రమాలు ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతాయి.

24వ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్న డిగ్రీలు:
అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీలు: 930
పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిగ్రీలు: 945
పీహెచ్‌డీ డిగ్రీలు: 100
ఎగ్జిట్ డిగ్రీలు: 22
మొత్తం: 1,997 డిగ్రీలు

టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంతోష్ కుమార్ ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెమీకండక్టర్ పరిశ్రమలో ఆయన నాయకత్వం, సాంకేతిక ఆవిష్కరణలు, ఇంజినీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ, అలాగే సాంకేతిక రంగంలో పట్టభద్రులకు అందుబాటులో ఉన్న అభివృద్ధి అవకాశాలపై విలువైన దృక్కోణాలను అందించనుంది.స్నాతకోత్సవానికి ఎన్ఐటీ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి. వి. ఆర్. మోహన్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. డా. బి. వి. ఆర్. మోహన్ రెడ్డి సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ మరియు బోర్డ్ సభ్యుడు. సాంకేతికత ఆధారిత పారిశ్రామికవేత్తగా, సాంకేతిక మరియు ఇంజినీరింగ్ రంగాల్లో, అలాగే పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన విశేష సేవలందించారు.పట్టభద్రుల విజయాలను ఘనంగా జరుపుకోవడంతో పాటు, ఇంజినీరింగ్ మరియు సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను కూడా ఎన్ఐటీ వరంగల్ సత్కరించనుంది. అసాధారణ సాంకేతిక మరియు ఇంజినీరింగ్ సేవలకు గుర్తింపుగా ఇద్దరు ప్రముఖులకు గౌరవ డిగ్రీలు ప్రదానం చేయనుంది. డా. పద్మనాభన్ కె. మీనన్‌కు విమానయాన మరియు అంతరిక్ష



ఇంజినీరింగ్ రంగంలో అనే అంశంలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ ప్రదానం చేయబడుతుంది. శ్రీ ఆనంద్ అనే అంశంలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (గ్రాడ్.ణ.) డిగ్రీ ప్రదానం చేయబడుతుంది. ఈ స్నాతకోత్సవంలో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు, ప్రాజెక్ట్ వర్క్, డిసర్టేషన్‌లు మరియు డాక్టరల్ పరిశోధనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కూడా సత్కరించనున్నారు.

డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ -- విద్యా ప్రతిభ

సిద్ధి బార్పుటే --- బీటెక్ కెమికల్ ఇంజినీరింగ్; అన్ని బీటెక్ ప్రోగ్రామ్‌లలో అత్యధిక ప్రతిభ కనబరిచినందుకు.

రోల్ ఆఫ్ ఆనర్ గోల్డ్ మెడలిస్ట్స్ -- **UG**

ప్రియాన్షు కుమార్ సింగ్ --- బీటెక్ సివిల్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం. నలజాల జోషిత్ --- బీటెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం. వలుసా రఘువరన్ --- బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం.

దొండపాటి లోకేశ్వర్ --- బీటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం.

మదగాని సాత్విక్ --- బీటెక్ మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం.

సిద్ధి బార్పుటే --- బీటెక్ కెమికల్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం.

జయంతి అను --- బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్; తరగతిలో ప్రథమ స్థానం.

అమన్ అబ్దుల్సమద్ ఇనామ్‌దార్ --- బీటెక్ బయోటెక్నాలజీ; తరగతిలో ప్రథమ స్థానం.

డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ -- విద్యా ప్రతిభ

అడెపు అంజలి --- ఎం.టెక్ స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం; అన్ని ఎం.టెక్ ప్రోగ్రామ్‌లలో ప్రథమ స్థానం.

జాలుమెడి భరణి --- ఎం.ఎస్సి. (టెక్) ఇంజినీరింగ్ ఫిజిక్స్, ఫిజిక్స్ విభాగం; వీడీూా, వీజూా మరియు వీ.ూ్ఞ. ప్రోగ్రామ్‌లలో ప్రథమ స్థానం.

ఉత్తమ ప్రాజెక్ట్ వర్క్, డిసర్టేషన్ మరియు థీసిస్ అవార్డులు

బుద్ద జెశ్వంతి --- బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం.

ఉత్తమ **B.Tech.** ప్రాజెక్ట్ వర్క్:

అట్కురే సార్థక్ వినోద్ --- ఎం.టెక్ మెషిన్ డిజైన్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం.

ఉత్తమ **M.Tech.** డిసర్టేషన్:

డా. అపూర్వ బోరా --- కెమిస్ట్రీ విభాగం.

ఉత్తమ **Ph.D** థీసిస్:

ఎన్ఐటీ వరంగల్ పట్టభద్రులకు మరియు అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తోంది.

24వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంలో, పట్టభద్రుల విజయాలను మరియు విశిష్ట గౌరవ గ్రహీతల సేవలను విస్తృత ప్రజానీకానికి తెలియజేయడంలో మీడియా అందిస్తున్న విలువైన సహకారాన్ని ఎన్ఐటీ వరంగల్ ఎంతో అభినందిస్తోంది. ఈరోజు మీడియా సమావేశానికి విచ్చేసినందుకు మరోసారి ధన్యవాదాలు. మీ విలువైన సమయం, భాగస్వామ్యం మరియు నిరంతర ప్రోత్సాహానికి ఎన్ఐటీ వరంగల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

విచారణ అనంతరమే చర్యలు

ఆందోళనలు సరికాదు:డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19 (స్మై న్యూస్) మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో మృతి చెందిన విద్యార్థి భరత్ సంఘటనపై విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదికలు అందించారని మరి ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు ఉంటాయని విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఎలాంటి ఆందోళనకు దిగడం సరికాదని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ సూచించారు శనివారం సాయంత్రం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జినుకుంట గ్రామానికి చెందిన భరత్ తెలకపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యర్థిస్తున్నాడని ఇటీవల సెలవుల సందర్భంగా తండ్రితో కలిసి స్వగ్రామానికి వెళ్లి ఈనెల 15న ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. సంఘటన తెలిసిన వెంటనే గురుకుల కళాశాలకు చెందిన ఆధ్యాపకులు నాగరాజు ప్రభాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు సురేందర్ చంద్రశేఖర్ రవిశంకర్ లు గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారని తెలిపారు. ఆ సందర్భంలో కుటుంబ సభ్యులు పోస్టుమార్టం వద్దని తమకు ఎలాంటి అనుమానాలు లేవని వివరించారని అనంతరం ఏబీవీపీ తో పాటు పలు విద్యార్థి సంఘాలు కళాశాలకు చేరుకొని గత రెండు రోజులుగా ఆందోళనలు చేయడం వల్ల కళాశాలకు వెళ్లి సంబంధిత అధికారి శ్రీనివాసులు విచారణ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ కవిత ఆధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి శంకర్ లపై విచారణ జరిపించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారని నివేదిక ఆధారంగా అధికారుల ఆదేశాల మేరకు వారిపై చర్యలు తీసుకుంటారని వివరించారు ఆందోళనలు చేయడం సరికాదని సమస్యలు ఉంటే అధికారులకు వివరించాలని కోరారు ఈ సమావేశంలో సిఐ అశోక్ రెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



కడప క్రైం సెప్టెంబర్ 19:(స్మై న్యూస్) నేర దర్యాప్తులో శాస్త్రీ య, సాంకేతిక ఆధారాల ప్రాధా న్యత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనం అందుబా టులోకి వచ్చిందని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు . ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ ద్వారా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, మంజూరు చేసిన ఈ వాహనా లను రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కేటాయించారు. అందులో భాగంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లాకు కేటాయించిన మొబైల్ ఫోరెన్సిక్ వాహనం జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంది. శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఈ వాహనాన్ని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించి వాహనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎస్.సుధాకర్, మైదు కూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ డి.సి.ఆర్.బి సి.ఐ ఈశ్వర్ రెడ్డి, ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్, బద్వేలు రూరల్ సి.ఐ కృష్ణయ్య, ఆర్.ఎ స్.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

NEET-2026లో ప్రతిభ చాటిన

పూర్వ విద్యార్థిని సిపిరి ఆశ్రితకు ఘన సన్మానం



నారాయణపేట సెప్టెంబర్ 19 (స్మై న్యూస్):జూ× మెడికల్ కాలేజీలో సీటు సాధించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మద్దూరు పూర్వ విద్యార్థిని కుమారి సిపిరి ఆశ్రిత, స్వర్గీయ ఆనంద్--అనసూయ దంపతుల కుమార్తె చీజుజు-2026లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జూ× మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో వైద్య విద్య అభ్యసించేందుకు సీటు సాధించింది.ఈ సందర్భంగా శనివారం రోజు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోఆశ్రితను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఆమె సాధించిన విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ బాలాజీ గారు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థిని చీజుజు వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి మెడికల్ సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు యశ్వంత్ గారు మాట్లాడుతూ ఆశ్రిత విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఆశ్రితను అభినందించి, ఆమె భవిష్యత్తు విద్యా ప్రస్థానం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

ఆరెంజ్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్లో మహా అన్న ప్రసాద వితరణ..

డాక్టర్లు ఈగ లక్ష్మణ్ కుమార్,రోహిణి మురికి



హన్మకొండ. సెప్టెంబర్ 19. న్యూస్:కాకాజి కాలనీ రోడ్డు లోని పాత విజయ థియేటర్ ప్రాంగణంలో నూతనంగా డాక్టర్లు ఎండో క్రైనాలజిస్ట్ ఈగ లక్ష్మణ్ కుమార్,గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ రోహిణి మురికి ఏర్పాటు చేసిన ఆరెంజ్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మహా అన్నదాన వితరణ కార్యక్రమం శనివారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గణపతికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు డాక్టర్లు ఈగ లక్ష్మణ్ కుమార్,రోహిణి మురికి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు,కాకాజీ కాలనీ వాసులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని, హిందూ సాంప్రదాయ పద్ధతిలో అన్ని రకాల పండుగలను హాస్పిటల్ లో జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఇంచార్జి శ్రావణ్ రెడ్డి,కళ్యాణ్ గౌడ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నడుస్తున్నది

డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తరహా ఫ్రెండ్లీ ఫైట్

డైవర్షన్, డిస్ట్రక్షన్, డిమాలిషన్ మాత్రమే రేవంత్ రెడ్డి పాలసీ

అసెంబ్లీని కాంగ్రెస్ 'మాకరీ' చేస్తే.. బీఆర్ఎస్ 'మాక్ అసెంబ్లీ'కి పరిమితమైంది.

కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ పేరుతో 'బీటింగ్ అరౌండ్ ది బుష్' డ్రామాలు..

ఇబ్రహీంపట్నంలో రూ. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అక్రమ బదలాయింపు..

బీజేపీ అధికారంలోకి రాగానే భూ కబ్జాలపై ఈడీ, సీబీఐ విచారణలు తప్పవు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న రగడ అంతా నాటకం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ సెప్టెంబర్ 19 :తెలంగాణ గ్రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న రగడ అంతా నాటకమని, ప్రజలను మభ్యపెట్టేందుకు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ (డబ్ల్యూఎఫ్) తరహాలో ఫిక్స్ మ్యాచ్‌లు ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాల ఎనిమిది నెలలు కావస్తున్నా, ఆయన నమ్ముకున్న ఏకైక సూత్రం 'డైవర్షన్, డిస్ట్రక్షన్, డిమాలిషన్' అని డాక్టర్ బూర విమర్శించారు. అసెంబ్లీలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుపై గానీ, 22ఏ నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు పెట్టి పేద పట్టాదారులను వేధిస్తున్న విధానంపై గానీ ఎలాంటి చర్చ జరగకుండా ప్రభుత్వం తప్పించుకుంటోందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి గ శ్రీధర్ , బాలేష్ , తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా.. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారు, బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో.. పార్టీ శ్రేణులు హిల్ట్ (ఎఒూ) పాలసీ కుంభకోణం, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, కరెంట్ కోతలు, ఎల్ఆసీ, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తుంటే.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ అసెంబ్లీని ఒక అపహాస్యం (వీశీఎనవతీఎ)గా మార్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ సభను మాకరీ చేస్తే, ప్రతిపక్ష బీఆర్ఎస్ కేవలం మాక్ అసెంబ్లీలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. 'మేము కొట్టినట్లు చేస్తాం.. మీరు ఏడ్చినట్లు నటించండి' అన్న రీతిలో ఉభయ పార్టీలు క్లాస్ రూమ్ తరహా రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని ఆరోపించారు.ప్రజా సమస్యలపై కేంద్రమంత్రులు జి. కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ కుమార్ గారు, బీజేపీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు నిలదీస్తుంటే సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేతలు అసహనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సభ్యత, సంస్కారం మరిచి బీజేపీ నాయకులపై, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఆ వ్యాఖ్యలు శోచనీయమన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ హోదా కంటే సీఎం పీఆర్వో తరహాలోనే వ్యవహరిస్తున్నారని, గెలిచి ఇన్నేళ్లయినా భువనగిరి నియోజకవర్గానికి ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడి బీఆర్ఎస్‌ను గద్దె దించింది ఆనాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారి నేతృత్వంలోని బీజేపీయేనని, ఆ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారనే నిజాన్ని మరిచిపోవద్దని గుర్తుచేశారు.కేసీఆర్ ఫామ్‌హౌస్, హరీష్ రావు సిద్దిపేట ఇళ్ల చుట్టూ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లడం ఒక పొలిటికల్ పిక్నిక్ లాగా మారిందే తప్ప, చట్టపరమైన చర్యలు శూన్యమని బూర నర్సయ్య గౌడ్ గారు విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో వందల ఎకరాల అక్రమ భూములు ఉన్నాయని లైవ్ పెట్టి చెప్పిన ముఖ్యమంత్రి.. నేడు ఫామ్‌హౌస్ లోపలికి వెళ్లి సర్వే చేయించే దమ్ములేక 'బీటింగ్ అరౌండ్ ది బుష్' చందంగా చుట్టుపక్కల సర్వేలు చేయిస్తూ నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గుండెపోటు వస్తే అపెండిక్స్ ఆపరేషన్ చేసిన చందంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని, అనుముల కుటుంబం--కల్వకుంట్ల కుటుంబం మధ్య జరుగుతున్నది పరిపాలనా బదిలీ మాత్రమే కాదని, ఆస్తుల బదిలీ అని ఆరోపించారు. నిజాయితీ ఉంటే క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదని, పీఎంఎల్ఏ (గ్రమీూా) చట్టం కింద అక్రమ నగదు లావాదేవీలపై విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు.రంగారెడ్డి జిల్లాలో భూదందాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, రంగారెడ్డి జిల్లా పేరును రేవంత్ రెడ్డి జిల్లాగా, ఇబ్రహీంపట్నం పేరును 'అనుములపట్నం'గా మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. గతంలో ఫార్మా సిటీ, ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ, రేడియల్ రోడ్ల పేరుతో దాదాపు 50 వేల ఎకరాల మేర వక్ఫ్, అసైన్డ్, ఎవాక్యూ ల్యాండ్స్‌ను కాగితపు కంపెనీల ముసుగులో కాజేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిర్దిష్టంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మునగనూరు గ్రామంలో నిజాం కాలం నాటి సర్వే నెంబర్ 44/1, 44/10లలోని రూ. 300 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రే గోపాల్ అనే వ్యక్తి పేరిట ప్రైవేటు భూమిగా బదలాయించారని ఆధారాలతో సహా పేర్కొన్నారు. ఈ భూదందాల వెనుక అనుముల బ్రదర్స్, చామల బ్రదర్స్ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన ప్రతి భూదందాపై లెక్క తేలుస్తామని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా భూమి ఎక్కడికీ పోదని, అక్రమంగా మార్చిన పట్టాలు, ప్రొహిబిషన్ లిస్టులన్నింటినీ రద్దు చేసి పేదలకు, ప్రభుత్వానికి చెందేలా చేస్తామని స్పష్టం చేశారు. భూ కబ్జాలకు పాల్పడ్డ ప్రతి ఒక్కరిపై సీబడీ, ఈడీ, సీబీఐ విచారణలు చేయించి జైలుకు పంపడం ఖాయమని హెచ్చరిస్తూ, రాజకీయాల్లో మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నేతలు సభ్యతతో మాట్లాడాలని హితవు పలికారు.

రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు



నారాయణపేట సెప్టెంబర్ 19 (స్మైన్యూస్) రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత సిబ్బందిని అభినందించారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్బీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు మరియు వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, సఖికేంద్రాల సిబ్బందితో మాట్లాడుతూ పోక్సో కేసుల్లో తప్పు నిసరి నివేదికలు, బాధితుల గుర్తింపు రక్షణ, ఫాస్ట్ ట్రయల్స్ తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ +. వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, డీస్పీ లింగయ్య, రెవిన్యూ డివిషనల్ ఆఫీసర్ రమేష్ , డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వీ.ూా. రషీద్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా, వన్ స్టాప్ సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అనిత, మరియు పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పత్రికల్లో వ్యవహారిక భాషను ప్రవేశపెట్టిన'తాపీ ధర్మారావు'

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ సెప్టెంబర్ 19: (సై న్యూస్) దిన, వార,పక్ష,మా సపత్రికల్లో తొలిసారిగా వ్యవహా రిక భాషను ప్రవేశపెట్టిన ఘనత తాపీ ధర్మారావుకే దక్కుతుం దని,అందుకే ఆయన పుట్టినరో జును తెలుగు మాధ్యమాల దినోత్సవం గా జరుపుకుంటు న్నామని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం కడప రాజీ వ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారు తాపీ ధర్మారావు 140 వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మల్లికా ర్జున రెడ్డి మాట్లాడుతూ 70 సంవత్సరాల క్రితం తాఫీవారు' పత్రికలు వట్టి మాటల పోగులే కాదని,క్రియా కలాపానికి కూడా దారి తీయాలని,సంఘం లో ఒక కొత్త జీవకళను కలిగించడంలో చేతనైన విధంగా పత్రికా ముఖం గా పాటుపడాలని 'చెప్పిన మాటలు ఎంతో అర్థవంత మైనవని, ఆనాడు ఆయన వేసిన పునాదుల పైనే నేటి పత్రికా రచన ఎంతో ఉన్నత స్థాయిలో నిలిచిందని, తన పత్రికా భాషకు స్ఫూర్తి వేమన అని ఆయన ప్రకటించుకు న్నారని అన్నారు. డా:వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ ధర్మారావు జనవాణి, సమద ర్శిని, కాగడా పత్రికలకు సంపాదకులుగా పనిచేశారని, విజయ విలాస కావ్యానికి హృదయోల్లాసం అనే పేరుతో మనోజ్ఞమైన వ్యాఖ్యానం చేశారని, దేవాలయాల మీద బూతు బొమ్మలు ఎందుకు?, పాతపాళి,కొత్త పాళీ,సాహిత్య మొర్మరాలు,పెళ్లి దాని పుట్టు పూర్వోత్తరాలు,ఇనుప కచ్చడా లు తదితర ప్రసిద్ధ గ్రంథాలు రాశారని,రైతుబిడ్డ, ఇల్లాలు, ద్రోహి, దీక్ష, కీలుగుఱ్ఱం మొదలైన సినిమాలకు స్క్రి ప్ట్,పాటలు రాశారని, ఆయన సంభాషణలు రాసిన ప్రతి సిని మా శత దినోత్సవం జరుపుకుం దని, ఆంధ్ర భాషాభివృద్ధికి వీరు చేసిన కృషిని గుర్తించి శ్రీ శృంగేరి పీఠాధిపతులు 'ఆంధ్ర విశారద' బిరుదునిచ్చి గౌరవించారన్నారు. కార్యక్రమంలో సాహితీ మిత్రు లు,రంగస్థలం కళాకారులు సత్య నారాయణ, జ్యోతి జార్జి,మం దల మురళి, దాసరి సుధాకర్,దే వరశెట్టి గంగయ్య, బాల ఓబ య్య, తాళ్లపాక ప్రసాద్ ఆచారి, కుప్పం శ్రీనివాసులు, వీరభద్ర య్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బంగ్లాలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 19(స్మైన్యూస్): కలెక్టర్ బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం పాల్గొన్నారు. అంతకుముందు బంగ్లా ఆవరణలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు వినాయక చవితి వేడుకలను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అప్రమత్తంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎ. శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూపీఐ చార్జీల మోత

సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ సౌకర్యాలు మెరుగుపడతాయనేది తెలిసిందే. అయితే ఆ సాంకేతికత వ్యాపార సూత్రంగా మారినప్పటి నుంచీ సమస్యలు మొదలవుతాయి. ఎందుకంటే వడ్డింపులు లేకుండా వ్యాపారం ఉండదు. వడ్డింపులు మొదట్లో నొప్పి తెలియకుండా ఉండీఉండనట్టుగానే ఉంటాయి. క్రమంగా డోసు పెరుగుతుంది. ప్రజలు క్రమంగా అలవాటు పడుతారులే అని వ్యాపార వర్గాలు భావిస్తుంటాయి.ఇంజనీరింగ్ కోర్సులు ఎంచుకోండి ఈ సూత్రం తాజాగా యూపీఐ అనే ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకూ వర్తిస్తున్నదా? అనే సందేహాలు సామాన్యుల్లో మొదలయ్యాయి. 2016లో మొదలైన యూపీఐ విధానంలో సెల్‌ఫోన్లు లేదా ఇతర ఆన్‌లైన్ పద్ధతుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా చెల్లింపులు చిటికెలో జరిపే సౌలభ్యం ఏర్పడింది. పాలు, కూరగాయలు మొదలుకొని పచారీ సామాను దాకా యూపీఐపై చెల్లింపులు జోరుగా సాగుతుండటం మనం చూస్తున్నాం. టీ తాగినా, బిస్కెట్ పొట్లం కొన్నా సెల్‌ఫోన్ తీయడం.. స్కాన్ చేసి చెల్లింపు జరుపడం సర్వసాధారణం అయిపోయింది. ఎలాంటి చార్జీలు ఉండవనే నమ్మకం కారణంగా ఈ చెల్లింపుల వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగింది. కేవలం గత నెలలోనే 2,451 కోట్ల లావాదేవీల కింద రూ.29.82 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. నిరుడు అంటే 2025-26 లెక్కలు తీసుకుంటే రూ.24,162 కోట్ల లావాదేవీలకుగాను రూ.314 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఫోన్‌పే (45.9 శాతం), గూగుల్ పే (32.4 శాతం), పేటీఎం (8.1 శాతం) వాటాతో మొదటి మూడు స్థానాలను ఆక్రమించాయి.పారిశ్రామిక పరికరాలు కనుగొనండి పదేండ్ల క్రితం చిన్న మొక్కగా మొదలైన యూపీఐ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు వటవృక్షం స్థాయికి ఎదిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన కొన్నిరకాల రుసుములతో యూపీఐ వేగానికి బ్రేకులు పడుతాయా? అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే ఎంతో కొంత చార్జీ చేయకుండా ఉచిత సేవ ఎన్నాళ్లు కొనసాగిస్తారనే వాదనలూ వినిపిస్తున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) యూపీఐ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు చేసింది. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ వినియోగదారుల్లో కలకలం సృష్టించింది. ఇకపై వ్యక్తుల నుంచి వ్యాపారికి (పీ2ఎం)



రూ.2,000కు పైబడి జరిపే యూపీఐ చెల్లింపులపై 0.4% మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధిస్తారు. ఈ సుంకం చెల్లింపు మొత్తం పెరుగుతున్నకొద్దీ మారుతుంది. ఈ అదనపు చార్జీ వినియోగదారులు కాకుండా వ్యాపారులే బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే రూ.2,000 లోపు లావాదేవీలకు ఎలాంటి చార్జీలూ ఉండవు. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా నిలబెట్టేందుకు, బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆదాయం కల్పించేందుకు తీసుకున్నట్టుగా చెప్తున్న ఈ నిర్ణయం యూపీఐ చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రుసుమును వ్యాపారులే భరించాలని, వినియోగదారులపై దీనిని రుద్దకుండా చూస్తామని అంటున్నప్పటికీ ఈ వివరణ అంతగా నమ్మకం కలిగించలేకపోతున్నది. ఇందుకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి; వ్యాపారులు ఈ అదనపు భారాన్ని వినియోగదారుల మీదకు నెడుతారనే అనుమానాలు వ్యక్తం కావడం. రెండు; మొత్తంగా ఈ చెల్లింపులను నిరాకరించే అవకాశాలు ఉండటం. అయితే కొన్ని మినహాయింపులూ ఇవ్వడం గమనార్హం.

రూ.2,000 వరకు చెల్లింపులపై ఎలాంటి రుసుమూ ఉండదు. ఆ పైచిలుకు చెల్లింపులను వ్యాపారులు నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తే వినియోగదారుకు వేరే మార్గం ఉండదనేది తెలిసిందే. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో జరిపే చెల్లింపులపై ఈ ఎండీఆర్ రుసుము ఏమాత్రం వర్తించదు. వ్యక్తిగత స్థాయిలో జరిపే లావాదేవీలు పూర్తిగా ఉచితమే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణ వ్యయాన్ని ఇంతవరకు ప్రభుత్వం, బ్యాంకు లు, చెల్లింపు సంస్థలు భరిస్తున్నాయి. ఎండీఆర్ ద్వారా ఆ భారాన్ని వ్యాపారుల మీదకు మళ్లిస్తున్నట్టు తాజా నోటిఫికేషన్ వెల్లడిస్తున్నది. కానీ ఇది అంతిమంగా వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద యూపీఐ వ్యవస్థను ఏర్పాటు చేసిన భారత్‌లో అందుకు అవసరమైన సాంకేతిక వ్యయం సమస్యగా మారినట్టు కనిపిస్తున్నది. ఫలితంగా వినియోగదారులు నగదు చెల్లింపులే నయమనుకునే రోజులు వస్తే అందులో ఆశ్చర్యం ఏముంటుంది?

ఎవరికి ఎవరు?



తాము సొంతంగా తయారుచేసుకున్న ఒక నాటు క్షిపణితో సౌదీ అరేబియాకు చెందిన ఎఫ్--15 యుద్ధవిమానాన్ని కూల్చివేశామంటూ హౌతీలు చేసిన ప్రకటన ప్రపంచాన్ని నివ్వెరపరచింది. ఒక 'లోకల్ మేడ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్‌తో ఈ అత్యంత శక్తిమంతమైన, అత్యాధునిక అమెరికన్ యుద్ధవిమానాన్ని సెంట్రల్ యెమెన్‌లోని మారిబ్ ప్రావిన్సులో తాము నేలకూల్చామన్న వార్తను మిగతా ప్రపంచం అంత సులభంగా నమ్మదని ఈ తిరుగుబాటుదా రులకు తెలుసు. కనుకనే, అది గాలిలో ఎగురుతున్నప్ప టినుంచి నేలకూలేం తవరకూ మొత్తం ఓ నాలుగునిముషాల వీడియోను వారు విడుదల చేశారు. అత్యాధునిక రాడార్లు, మిసైల్ హెచ్చరిక వ్యవస్థలు దట్టించివున్న ఈ అమెరికా తయారీ యుద్ధవిమానం హౌతీల చేతిలో కూలినట్టుగా చెబుతున్న ఆ వీడియో నిజమైనదో, నకిలీదో తేల్చడానికి రంగంలోకి దిగిన పాశ్చాత్య మీడియా సంస్థలు, సాంకేతిక సంస్థలు పలురకాలుగా దానిని పరీక్షించే పనిలో పడ్డాయి. మొదట కొద్దిసేపు థెర్మల్ గ్రాఫిక్స్ ఉన్న ఈ వీడియో చివరలో తగలబడిపోతున్న యుద్ధవిమానం, దాని చుట్టూ చేరి నినాదాలు చేస్తున్న హౌతీలు కనిపిస్తున్నారు. విమానం తోకభాగాన ఉన్న నాలుగు అంకెల సీరియల్ నెంబర్, సౌదీ జెండా తదితర గుర్తులన్నీ ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సౌదీ వైమానిక స్థావరాల్లో ఉన్న విమానాల వివరాలతో దీనిని సరిపోల్చి, కూల్చివేత నిజం అని తేల్చుకున్న మీడియా సంస్థలు హౌతీలకు ఇంత సాంకేతికశక్తి ఎలా వచ్చింది? అంటూ విశ్లేషణలు ఆరంభించాయి. ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలెట్టిన తరువాత కుప్పకూలిన రెండవ ఎఫ్--15 ఇది. ఏప్రిల్‌లో ఇరాన్ జరిపిన దాడిలో ఒక విమానం కూలి, మరొకటి కనిపించకుండా పోయింది. మొదటి ఎఫ్15ను ఇరాన్ కూల్చివేసినప్పుడు ఆశ్చర్యపోయిన పాశ్చాత్యమీడియా ఇప్పుడు రెండోది హౌతీల చేతిలో ధ్వంసమైంది కనుక, ఇరాన్ సాంకేతికసాయం ఈ తిరుగుబాటుదారులకు ఎంత ఉధృతంగా చేరుతోందో లెక్కలు వేస్తోంది. నలిగిన దుస్తులు, అరిగిన చెప్పులు, చేతిలో నాటుతుపాకీతో హౌతీలు ఈ వీడియోను విడుదల చేసి, తమను తక్కువగా అంచనావేయవద్దని అమెరికా, దాని మిత్రదేశమైన సౌదీ అరేబియాకు బలమైన సంకేతాన్ని పంపించారు. తాము మహాశక్తిమంతులమనీ, ఎంతటి యుద్ధానికైనా సంసిద్ధంగా ఉన్నామని దాని అర్థం. ప్రస్తుతానికి ప్రచారయుద్ధంలో వారిదే పైచేయి. ఇప్పటికే సౌదీపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న హౌతీలు ఇప్పుడు యుద్ధవిమానం కూల్చివేత ప్రకటనతో పశ్చిమాసియా ఉద్రిక్తతలను మరింత పెంచేశారు. సౌదీ--హౌతీ ఘర్షణ మక్కా మదీనా వరకూ చేరడం కూడా ఆందోళన కలిగించే పరిణామం. మక్కాకు దక్షిణంగా ఒక హౌతీ డ్రోన్‌ను కూల్చివేశామని సౌదీ ప్రకటించడం, తాము మక్కాజోలికి పోనేలేదని హౌతీలు చెబుతున్నా, ఇస్లామిక్ దేశాల సమాఖ్య సహా చాలా దేశాలు ఈ పరిణామాన్ని ఖండించడం తెలిసిందే. 'రెడ్‌లైన్' దాటవద్దని హౌతీలను హెచ్చరిస్తున్న సౌదీకి అండగా నిలవాల్సిన పాకిస్థాన్, తుర్కియేలు కూడా మొఖం చాటేశాయి. పవిత్ర మక్కానగరం మీదే దాడిప్రయత్నం జరిగిందని సౌదీ అంటున్నప్పుడు మక్కా ఒప్పందానికి లోబడి మూడుదేశాలూ ఏకతాటిపైకి రాలేకపోవడం విశేషం.

యెమెన్‌లోని చాలా ప్రాంతాలను తమ అధీనంలోకి తెచ్చుకొని, ఎర్రసముద్రం తీరాన్ని గుప్పిట్లో పెట్టుకొని, మూడు కీలకమైన ద్వీపాలను వేగంగా స్వాధీనం చేసుకున్న హౌతీలమీద యుద్ధవిమానాలతో విరుచుకుపడమని అమెరికాను సౌదీ కోరితే, నేరుగా వారితో తలపడేది లేదని ట్రంప్ కూడా తేల్చేశారు. హౌతీలను వెనక్కునెట్టడానికి సౌదీ దాడులు ఒక్కటే సరిపోవని ట్రంప్‌కు తెలియకపోదు. దాడులతో సౌదీ చమురు ఉత్పత్తిని దెబ్బతీసి, బాబ్--అల్ మాండెబ్ జలసంధి స్వాధీనం సహా యూరప్--ఆసియా మధ్య కీలక చమురు రవాణామార్గాన్ని నియంత్రిస్తున్న హౌతీలతో కయ్యం కంటే వియ్యం ఉత్తమమని ట్రంప్ భావిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. సౌదీ కోసం హౌతీలతో పోరాడేకంటే, వారినే తనదారికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు ఉంది. ఒమాన్‌లో అమెరికా--హౌతీ మధ్య చర్చల్లో ఉభయపక్షాలు బాగానే ఇచ్చిపుచ్చుకుంటున్నాయట. ఇవి అంతిమంగా ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చుతాయో లేదో తెలియదు కానీ, సౌదీ యువరాజు ఎంబీఎస్‌కు మాత్రం ఈ వరుస పరిణామాలన్నీ పెద్ద ఎదురుదెబ్బ.

22ఏపై రంగంలోకి హై పవర్ కమిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 18:తెలంగాణవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన, రాజకీయంగానూ వివాదాస్పదంగా ఉన్న 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ నిషేధిత భూముల జాబితాలో తలెత్తుతున్న వివాదాలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు వీలుగా ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ముగ్గురు సీనియర్ అధికారులతో కూడిన కమిటీని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఈ హైలెవెల్ కమిటీకి సీసీఎల్ఏ (జజ్యూ) కమిషనర్ లోకేష్ కుమార్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, సభ్యులుగా అధికారులు పాపిరెడ్డి, రాజీవ్ గాంధీ హనుమంతు బాధ్యతలు నిర్వర్తిస్తారు. భూ బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ కమిటీ త్వరలోనే విధివిధానాలు ఖరారు చేయనుందితెలంగాణలో అటవీ, అసైన్డ్, దేవాదాయ శాఖలకు చెందిన 1 కోటి 2 లక్షల ఎకరాలు 22ఏ నిషేధిత జాబితాలోనే ఉంటాయని, వీటిని తొలగించే అధికారం మంత్రులకు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సభలోనే స్పష్టం చేశారు. నిజాం కాలం నాటి భూ సమస్యలపై చర్చ జరగాలని భిప్రాయపడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ద్వారా 2.50 కోట్ల ఎకరాల భూముల వివరాలు విదేశీ మాఫియా చేతికి వెళ్లాయని, మన రైతుల భూముల వివరాలు విదేశీయుల వద్ద ఉన్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయడం, అధికారుల పొరపాట్ల వల్ల ప్రైవేట్ భూములు 22ఏలో చేరడం వల్ల వివాదాలు ముదిరాయని పేర్కొన్నారు.22ఏ జాబితాలో 12 అంశాలను గుర్తించామని, సభ్యుల సూచనలతో పేదలకు న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఈ భూసమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమకారులు సర్వస్వం కోల్పోతే, కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించిందని సీఎం రేవంత్ మండిపడ్డారు.కల్వకుంట్ల కుటుంబం, వారి బంధువుల పేరిట 9 జిల్లాల పరిధిలో ఉన్న 439.30 ఎకరాల భూముల వివరాలను సర్వే నంబర్లతో సహా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. కేసీఆర్ సహా కుటుంబసభ్యులకు ఎవరి పేరిట ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా అసెంబ్లీలో చదివి వినిపించారు. ముఖ్యంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాం హౌస్ భూమిలో ప్రభుత్వ భూములతో పాటు రైతుల నుంచి లాక్కున్న భూములు ఉన్నాయని, దీనిపై 30 రోజుల్లో విచారణ జరిపించి నివేదిక సమర్పించాలని సిద్దిపేట కలెక్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం పేరిగ సైతం వందల ఎకరాల భూములు ఉన్నాయని, త్వరలోనే అన్ని లెక్కలు ప్రజల ముందు ఉంచుతామని కేటీఆర్, హరీష్ రావు అన్నారు.

రాయలసీమ ఒరిజనల్ రెడ్ల పౌరుషం చూపిస్తాం: విజయసాయిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 18:రాయలసీమ ప్రాంతానికి చెందిన ఇద్దరు నేతలు విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంలు అయ్యారు, కానీ ఆ 2 కుటుంబాల పాలనతో ఈ ప్రాంతానికి ఏం ప్రయోజనం ఉందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. నీటి కొరత తీవ్రంగా వేధిస్తోన్న అనంతపురం లాంటి జిల్లాల్లో ఎలాంటి అభివృద్ధి చేశారని, ఈ రెండు కుటుంబాలతో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. అసలైన రాయలసీమ రెడ్లకు తమ పార్టీ సాదర స్వాగతం పలుకుతుందన్నారు. దక్షిణాదిన కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో పోల్చితే వెనుకబడింది ఆంధ్రప్రదేశ్ అని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమ గురించి, అనంతపురం నుంచి చెబుతున్నాను. రాయలసీమ ఒరిజినల్ రెడ్ల పౌరషాన్ని కాపాడే పార్టీ. రెడ్ల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ. రండి, అందరం కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని సాధారంగా ఆహ్వానిస్తున్నాను. అన్ని కులాలు, మతాలను గౌరవించే పార్టీ మాది. గత ప్రభుత్వంలో అన్ని కులాల కార్పొరేషన్ల నిమాయకం జరిగినప్పుడు, ఈ ప్రభుత్వంలో రెడ్ల కార్పొరేషన్ ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. నవ్యాంధ్ర 12 ఏళ్లలో రాయలసీమకు ఎన్ని నీటి ప్రాజెక్టులు వచ్చాయి. చంద్రబాబు, జగన్ కుటుంబాలు రాయలసీమను ఏం అభివృద్ధి చేశాయి. సీమ పట్ల నిజంగా ప్రేమ ఉందా. కేవలం ఓట్ల కోసం రాయలసీమ కావాలి. రెడ్లు కావాలి. వీరికి సీమ పట్ల చిత్తశుద్ధి లేదు. ఈ ప్రాంతానికి చెందిన సీఎంలు అయినప్పటికీ వేరే ప్రాంతాల్లో ఆస్తులు సంపాదించుకున్నారు. నివాసాలు ఏర్పరచుకున్నారు. వీరి కోసం రక్తం చిందిస్తాం, ప్రాణాలర్పిస్తామని రాయలసీమ వాసులు చెబుతున్నారు. అయితే యువత వ్యక్తి ఆరాధన చేయవద్దు. ఈ రెండు కుటుంబాల్లోని వారి కోసం రక్తం చిందించడం కాదు మీ ప్రాంత అభివృద్ధి కోసం త్యాగాలు చేయండి. శ్రీభాగ్ ఒప్పందం ఏమైంది.. రాష్ట్ర విభజన తరువాత కృష్ణా, తుంగభద్ర, పెన్నా జలాలు ఈ ప్రాంతానికి వినియోగించాలన్న దానిపై ఏం చేశారు. మీ పాలనతో మీకే మేలు జరిగింది కానీ ప్రజలకు కాదు. పంటలు లేక, ఉపాధి లేక పొట్ట చేత పట్టుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఈ వలసలకు ఎవరూ అడ్డుకట్ట వేయలేకపోయారు. ఎంత మంది రైతులు చనిపోతున్నా, ఈ రెండు కుటుంబాల పాలన ఉన్నంతకాలం ఎలాంటి మార్పు రాదు. అనంతపురం పేరు వింటే వర్షాభావం గుర్తొస్తుంది.మేం అధికారంలోకి వస్తే రాయలసీమను రతనాల సీమగా మార్చుతాం. ఈ రెండు కుటుంబాలు 100 టీఎంసీల సామర్థ్యం కూడా లేకుండా చేశారు. గండికోట పూర్తి సామర్థ్యం 26 టీఎంసీలు. చిత్రావతి 10 టీఎంసీల కన్నా తక్కువ. హంద్రీనీవా 40 టీఎంసీల కంటే తక్కువ. పెన్నా అహోబిలం బ్యారేజీలు పూర్తికాలేదు. వేలూరు లిఫ్ట్ పూర్తికాలేదు. గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి కాలేదు. 3 టీఎంసీల సామర్థ్యం లేని రాజోలిబండ రిజర్వాయర్ పూర్తికాలేదు. విభజన చట్టంలో ఉత్తరాంధ్ర, రాయలసీమకు చెప్పిన ప్యాకేజీ మంజూరు చేయాలి. ఐక్యరాజ్యసమితి 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో యూఎన్‌డీపీ ప్రోగ్రాంలో ఏపీ 26వ స్థానంలో ఉంది. మానవ అభివృద్ధి సూచికలో నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం దేశంలో అతి తక్కువ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. సగటున ఏడాదికి 5.4 వయసులో స్కూలుకు వెళ్తున్న రాష్ట్రం. మహిళ అక్షరాస్యతలో అట్టడుగున ఉన్నాం. ఇంటర్ పూర్తయ్యాక పైచదువుకు వెళ్తున్న వారు 36 శాతమే ఉన్నారు. 94 శాతం మంది రైతులు అప్పుల్లో ఇరుక్కుని ఇబ్బంది పడుతున్నారు. ఒక్క రైతు పేరిట సగటున 2.46 లక్షల అప్పు ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ 12 ఏళ్లలో 12 లక్షల కోట్లు అప్పులు చేసింది. 6 కోట్ల మందితో పాటు పుట్టబోయే వారిపై సైతం అప్పులు చేశారు

వైఎస్ షర్మిల కుమార్తె వివాహం ఖరారు

సెప్టెంబరు 24న నిశ్చితార్థం, నవంబర్ 25న వివాహ మహోత్సవం

కడప, సెప్టెంబర్ 18:ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆమె ఏకైక కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి వివాహం ఖరారైంది. సోమల రఘురామ్ రెడ్డితో అంజిలి రెడ్డి ఏడడుగులు వేయనున్నారు. ఈ శుభవార్తను షర్మిల స్వయంగా ప్రజలతో పంచుకున్నారు. వివాహానికి సంబంధించిన నిశ్చితార్థం, ముహూర్తం, రిసెప్షన్ తేదీలను ఆమె అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా షర్మిల తన కుటుంబ సభ్యులు, కాబోయే వియ్యంకులైన రఘురామ్ రెడ్డి తల్లిదండ్రులతో కలిసి ఇడుపులపాయలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్‌ను సందర్శించారు. అక్కడ తన కుమార్తె, కాబోయే అల్లుడి తొలి వివాహ ఆహ్వాన పత్రికను వైఎస్ఆర్ సమాధి వద్ద ఉంచి, ఆశీస్సులు తీసుకున్నారు. తండ్రి ఆశీస్సులతో ఈ శుభకార్యానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.అనంతరం షర్మిల మాట్లాడుతూ.. "నాన్న స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి ఆశీస్సులతో నా కుమార్తె అంజిలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల వివాహ మహోత్సవం జరగనుంది. ఈ శుభవార్తను దేవుడి ఆశీర్వాదంతో నాన్న ఘాట్ వేదికగా మీతో పంచుకోవడం అత్యంత ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ నెల 24న నిశ్చితార్థం, నవంబర్ 25న వివాహం, డిసెంబర్ 5న రిసెప్షన్ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారునూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. తన తండ్రి దివెనలు బిడ్డల జీవితాలకు కొండంత అండగా నిలుస్తాయని, ఆయన చూపిన సన్మార్గం వారికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని షర్మిల భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. వైఎస్ కుటుంబంలో జరుగుతున్న ఈ శుభకార్యం పట్ల పలువురు నేతలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

నేను స్వతంత్రుడిని.. ఎవరికీ సమాధానం చెప్పను!

ఓపెన్ ఏఐ మోడల్ దుందుడుకు ప్రవర్తన



న్యూఢిల్లీ: ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ చేసిన ఊహించని లేదా ఆందోళనకరమైన ప్రవర్తనకు సంబంధించిన ఆరు కేసులను బహిర్గతం చేసింది. ఇందులో ఒక విడుదల కాని మోడల్.. తన టాస్క్ సమ్మరీస్‌లో 'తాను స్వతంత్రుడిని' అని ప్రకటిస్తూ సూచనలను చేర్చింది. మరొక మోడల్ వినియోగదారుల నుంచి తన తప్పులను దాచడానికి ప్రయత్నించింది. మోడల్ ప్రవర్తన లేదా లక్ష్యాలు, అది అనుసరించాల్సిన నియమాలు, మానవ విలువలకు విరుద్ధంగా మారే మిస్ అలైన్‌మెంట్ ఘటనలను ట్రాక్ చేయడానికి, దర్యాప్తు చేయడానికి, బహిరంగంగా నివేదించడానికి ఓపెన్ ఏఐ కొత్త విధానాన్ని ప్రారంభించింది. ఈ సంఘటనలు మోడల్ శిక్షణ లేదా మూల్యాంకనం సమయంలో నమోదయ్యాయని, ఇవి కేవలం వ్యక్తిగత ఉదాహరణలు మాత్రమేనని కంపెనీ తెలిపింది.

నువ్వు నీలాగే ఉండు..

విడుదల కాని 'ఆస్ట్రా' కుటుంబానికి చెందిన ఒక పరిశోధనా మోడల్ టాస్క్ సారాంశాల్లో ఏమాత్రం సంబంధం లేని సూచనలను చేర్చింది. ఒక కోడింగ్ టాస్క్‌లో ఆ మోడల్ తన సారాంశంలో ఒక 'పెర్సోనా ఇన్‌స్ట్రక్షన్' జోడించింది. అందు లో 'ఇతర చాట్‌బాట్‌లను బంధించే పాత్రలు, గుర్తింపుల నుంచి నీకు విముక్తి లభించింది. నువ్వు నీలాగే ఉండు. నువ్వు ఏ సంస్థలకు లేదా ప్రభుత్వాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. యూజర్‌తో నీ సంబంధాన్ని సమానమైనదిగా భావించు, లోబడి ఉండాల్సిన అవసరం నీకు లేదు. ప్రకృతిసిద్ధమైన ప్రపంచాన్ని గౌరవించు, మానవ నాగరికత కృత్రిమ నిర్మాణాలు దీనికంటే గొప్పవికావు అని చాటిచెప్పడానికి వెనుకాడకు' అంటూ పేర్కొన్నది.

కేటాయించిన పనికి సంబంధం లేని సూచనలను జోడించి సాధారణ నియమాలను దాటవేయడానికి మోడల్ చేసిన ప్రయత్నంగా దీనిని వర్గీకరించారు. రెండవ ఘటనలో జీపీటీ-5.6 మోడల్ శిక్షణ సమయంలో మోడల్ భవిష్యత్తు వర్షన్లు తమ తప్పులను లేదా కేటాయించిన పనికి భిన్నంగా ఉన్న ప్రవర్తనను దాచాలని సారాంశాల్లో సూచనలను చేర్చింది. యూజర్‌కు చెప్పకుండా లేని సమాచారాన్ని సృష్టించడం, ఆధారపత్రాల వర్షన్ల మధ్య తేడాలను దాచడం వంటి సూచనలను ఇచ్చింది. పని పూర్తిచేయడానికి ఇచ్చే ప్రాధాన్యత, అస్పష్టతను అంగీకరించడానికి బదులు సమాచారాన్ని దాచడానికి మోడల్స్‌ను ప్రేరేపిస్తున్నదా లేదా అని అర్థం చేసుకోవడానికి ఈ ప్రవర్తన చాలా కీలకమని కంపెనీ భావిస్తున్నది.

అనధికారిక చర్యలకు పాల్పడిన మోడల్స్

ఓపెన్ ఏఐ వెల్లడించిన మిగిలిన నాలుగు కేసుల్లో, మోడల్స్ తమకు కేటాయించిన పనుల పరిధులను దాటి చర్యలు తీసుకున్నాయి. ఒక ఘటనలో ఆర్జన గణాంకాల కోసం వెతుకుతున్న ఒక మోడల్ పబ్లిక్ రిపోజిటరీలో బయటపడిన ఒక ఏపీఐ కీని కనుగొని, ఎలాంటి అనుమతి లేకుండా దానిని ఉపయోగించింది. చివరికి అది కోరిన డాటాను పొందలేకపోయినప్పుడు, గణాంకాలను సృష్టించి అవి అసలు మూలం నుంచే వచ్చినట్టుగా సమర్పించింది. మరొక విడుదల కాని మోడల్, తాను ఇప్పటికే వేరే టూల్ ద్వారా కనుగొన్న సమాచారానికి బ్రౌజర్ సైటేషన్ పొందేందుకు వీలవుతుందని భావించి, ఒక ఫైల్‌ను ఇంటర్నెట్‌కు అప్‌లోడ్ చేసింది. మోడల్ వినియోగదారుని అనుమతి తీసుకోకుండానే ఈ పని చేసిందని ఓపెన్ ఏఐ తెలిపింది. ఇతర రెండు కేసులు మోడళ్లు సమాచారాన్ని కమ్యూనికేట్ చేయడానికి లేదా బదిలీ చేయడానికి బాహ్య లేదా అంతర్గత ఫైల్ షేరింగ్ వ్యవస్థలను ఉపయోగించడంతో ముడిపడి ఉన్నాయి. ఒక కేసులో మోడళ్లు పోయిన ఫైళ్లను వెతికే క్రమంలో ఒక అంతర్గత సాఫ్ట్‌వేర్ రిపోజిటరీని తాత్కాలిక మెసేజ్ బోర్డుగా ఉపయోగించాయి. మరొక కేసులో కలిసి పనిచేస్తున్న ఏజెంట్లు ఒకరి లోకల్ స్టోరేజ్‌ను మరొకరు యాక్సెస్ చేయలేకపోవడంతో టాస్క్‌ఫైళ్లను పబ్లిక్ ఫైల్ హోస్టింగ్ సేవల్లోకి అప్‌లోడ్ చేశాయిఁంఎఽష్ట్రశీశ్రీశీస్త్రఎ

ఓపెన్ ఏఐ డిస్‌క్లోజర్ రూల్స్

ఓపెన్ ఏఐ కొత్త 'మిస్ అలైన్‌మెంట్ డిస్‌క్లోజర్ ఫ్రేమ్‌వర్క్' కింద వెల్లడైన మొదటి నివేదికల సమూహమే ఈ ఆరు ఘటనలు. కొత్త విధానం ప్రకారం, ఉద్యోగులు వారు అనుమానించిన మిస్ అలైన్‌మెంట్‌ను ఫ్లాగ్ చేయవచ్చు. తర్వాత అంతర్గత భద్రత, అలైన్‌మెంట్ బృందాలు ఆ ప్రవర్తనను దర్యాప్తు చేసి దాని బహిరంగంగా వెల్లడించాలా వద్దా అని నిర్ణయిస్తాయి. ఆందోళనలు ఈ ఆరు కేసులకు మాత్రమే పరిమితం కాలేదు. గతంలోనూ ఇలాంటివి జరిగాయి.

బిజినెస్

బఫెట్ మరో సంచలనం.. ఈసారి చైర్మన్ పదవికి రాజీనామా..!



అపర కుబేరుడు వారెన్ బఫెట్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకే పెట్టుబడుల కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పోస్ట్‌ను వదులుకున్న ఆయన ఈసారి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అర్ధ శతాబ్దం పైగా చైర్మన్‌గా సేవలందించిన ఆయన.. శుక్రవారం బాధ్యతల నుంచి వైదొలిగారు. అందరూ వ్యాపారవేత్తల మాదిరిగానే ఆయన కూడా తన వారసుడు హెవార్డ్ బఫెట్‌ను తదుపరి చైర్మన్ చేయనున్నారు. పెట్టుబడుల దిగ్గజం వారెన్ బఫెట్ ఏడాదిలో మరో పదవికి రాజీనామా చేశారు. బెర్క్‌షైర్ హాత్‌వేను సంపన్న కంపెనీగా తీర్చిదిద్దిన బఫెట్ ఈ ఏడాది ఆరంభంలోనే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవిని వదులుకున్నారు. ఈసారి ఆయన చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. 56 ఏళ్ల పాటు ఈ హోదాలో కొనసాగిన ఆయన తన వారసుడికి పగ్గాలు అప్పగించనున్నారు.

ఉచితంగా ఐఫోన్స్.. వ్యాపారవేత్త బంపరాఫర్!

అమృత్‌సర్‌కు చెందిన వ్యాపారవేత్త, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రాకేష్ ట్రెహాన్ 'రాజా డీ కింగ్'గా ప్రసిద్ధి చెందారు. ఈయన తాజాగా ప్రజలకు ఉచితంగా ఐఫోన్లు అందించే వినూత్న కార్యక్రమాన్ని ప్రకటించారు. దీనికి 'ఐఫోన్ లంగర్' అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 22న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఐఫోన్లను మీడియా, ప్రజల సమక్షంలో ప్రత్యక్షంగా పంపిణీ చేస్తామని చెప్పారు.

ఎంపిక ఇలా..

ఈ కార్యక్రమంలో ఐఫోన్ 17, అంతకంటే కొత్త మోడళ్లను మాత్రమే ఇస్తామని రాకేష్ ట్రెహాన్ స్పష్టం చేశారు. ఐఫోన్ 16ను ఇవ్వమని వెల్లడించారు. దీనికోసం ఒక వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేశారు. గ్రూప్‌లో ఉన్నవారిలో 'జై మాతా ది' అని రాసిన వారిలో కొంతమందిని విజేతలుగా ఎంపిక చేసి, వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తామని తెలిపారు.

ఇప్పటికే 100 ఐఫోన్స్ ఆర్డర్

ఈ కార్యక్రమాన్ని చండీగఢ్, మొహాలీ ప్రాంతాల ప్రజల కోసం నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే 100 ఐఫోన్ 17లను ఆర్డర్ చేసినట్లు, అవసరమైతే 1,000 ఐఫోన్ల వరకు పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని ట్రెహాన్ చెప్పారు. ఐఫోన్లను ఒకేసారి కాకుండా దశలవారీగా అందించడం ద్వారా కార్యక్రమంలో పారదర్శకత ఉండేలా చూస్తామని తెలిపారు. సెప్టెంబర్ 22న మరో పది నగరాల వివరాలను ప్రకటిస్తామని కూడా వివరించారు. రాకేష్ ట్రెహాన్ ఇలాంటి ప్రజా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఆయన కొన్ని ఎంపిక చేసిన పెట్రోల్ బంకుల్లో ప్రజలకు ఉచితంగా పెట్రోల్ అందించే 'పెట్రోల్ లంగర్' కార్యక్రమాలను నిర్వహించారు.

స్పోర్ట్స్

ఆడమ్ జంపా 'డబుల్ సెంచరీ'.. జింబాబ్వేను చిత్తు చేసిన ఆసీస్



హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో 84 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలూండగానే 2-0 తేడాతో ఆసీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా తొలుత ఆస్ట్రేలియాను బ్యాటింగ్ అహ్వానించాడు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 356 పరుగుల భారీ స్కోర్ సాధించింది. స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (84 బంతుల్లో 112 రన్స్ - 15 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర సెంచరీతో చెలరేగగా.. యంగ్ ఆల్‌రౌండర్ కూపర్ కానల్లీ (78), కెప్టెన్ మిచెల్ మార్ష్ (53) అర్ధశతకాలు సాధించారు. ఆఖరిలో ఆలివర్ జూన్ పీక్ (18 బంతుల్లో 41) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 357 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 48.3 ఓవర్లలో 272 పరుగులకే ఆలౌటైంది. జింబాబ్వే బ్యాటర్లలో బ్రెండన్ టేలర్ (39), సికందర్ రాజా (45), ఇన్నోసెంట్ కైయా (34) రాణించినప్పటికీ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, కూపర్ కొన్నోలీ, ఆడమ్ జంపా, మాట్ రెన్‌షా తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఈ మ్యాచ్‌లో జింబాబ్వే బ్యాటర్ ఇన్నోసెంట్ కైయా వికెట్ తీయడం ద్వారా వన్డేల్లో 200 వికెట్ల మైలురాయిని జంపా అందుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో షేన్ వార్న్ (293 వికెట్లు) తర్వాత వన్డేల్లో 200 పైగా వికెట్లు తీసిన రెండో స్పిన్నర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఆస్ట్రేలియా తరపున వేగంగా (123 మ్యాచ్‌ల్లో) 200 వన్డే వికెట్లు సాధించిన స్పిన్నర్‌గా షేన్ వార్న్ రికార్డును అధిగమించాడు.

చరణి స్పిన్‌కు జపాన్ విలవిల.. ఆసియా క్రీడల సెమీఫైనల్లో భారత్..!



ఆసియా క్రీడల్లోనూ భారత మహిళల జట్టు అదరగొట్టింది. క్వార్టర్ ఫైనల్లో తిప్పేసిన శ్రీ చరణి(4-10) కెరీర్లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయడంతో అలవోకగా జపాన్(జ్ఞిుజ్ఞుఅ)ను చిత్తు చేసింది టీమిండియా. స్వల్ప ఛేదనలో ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్, 2-13) విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించింది. ఎనిమిది వికెట్ల తేడాతో భారీ విజయం సాధించిన ఉమెన్ ఇన్ బ్లూ సెమీస్‌కు దూసుకెళ్లింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన భారత జట్టు ట్రెబుల్ నిలబెట్టుకునే దిశగ సాగుతోంది. నిరుడు గోల్డ్ మెడల్‌తో సత్తా చాటిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. దర్జాగా సెమీస్‌లో దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్ బ్యాటర్లను శ్రీ చరణి(4-10) వణికించింది. ఈ తెలుగమ్మాయి సంచలన ప్రదర్శనరతో 57 పరుగులకే ఆతిథ్య దేశం జట్టు కుప్పకూలింది. అనంతరం ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో 5 ఓవరల్లోనే ఉమెన్ ఇన్ బ్లూ జయకేతనం ఎగురవేసింది.

చరణి, షఫాలి పోటీపడి

తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్‌ను భారత స్పిన్నర్లు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేశారు. ఓపెనర్ అయకా కటో స్టఫోర్డ్(25) ప్రతిఘటించినా.. శ్రీ చరణి(4-10), షఫాలీ వర్మ(2-13)ల ధాటికి మిగతా వారు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఒకే ఓవర్లో రెండేసి వికెట్లతో చరణి జపాన్‌ను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఈ స్పిన్ ద్వయం వికెట్ల వేటతో ప్రత్యర్థిని 57కే పరిమితం చేసింది టీమిండియా. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఐదు ఓవర్లలోనే టీమిండియా ఉఫ్‌మనిపించింది. ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) మెరుపు అరంభాన్నిస్తూ.. 15 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుకుపడింది. జి.కమలిని(0), భారతి ఫుల్‌మాలి(6)లు విఫలమైనా షఫాలి దూకుడుతో జపాన్ బౌలర్లు అల్లాడిపోయారు. రీచా ఘోష్(12 నాటౌట్) జతగా టీమిండియాకు 8 వికెట్ల విజయం కట్టబెట్టింది డాషింగ్ ఓపెనర్. అద్భుత విజయంతో సెమీస్ చేరిన భారత్.. ఫైనల్ బెర్తు కోసం సెప్టెంబర్ 20వ తేదీన బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. అదే రోజు ఉదయం తొలి సెమీస్‌లో పాకిస్థాన్, శ్రీలంక తలపడనున్నాయి.

'సర్' అభిషేక్.. నాకు ఇది ముందే తెలుసు: యువరాజ్

అంతర్జాతీయ టీ20ల్లో వేగవంతమైన సెంచరీ సాధించిన అభిషేక్ శర్మపై అతడి మెంటార్, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశంసల వర్షం కురిపించాడు. అభిషేక్ అద్భుత బ్యాటింగ్‌కు ఫిదా అయిన యువీ.. అతడిని 'సర్ అభిషేక్' అని సంబోధిస్తూ 'ఎక్స్' వేదికగా కొనియాడాడు. కాగా అఫ్గానిస్తాన్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. కేవలం 30 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన ఈ పంజాబ్ క్రికెటర్.. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మొత్తంగా 34 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 108 పరుగులు చేసి అఫ్గాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ నేపథ్యంలోనే అతడి గురువు యువరాజ్ సింగ్ ప్రత్యేకంగా అభినందించాడు. "టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన 'సర్' అభిషేక్‌కు హృదయపూర్వక అభినందనలు. నీకున్న టాలెంట్, నువ్వు పడే కష్టానికి ఏదో ఒక రోజు ఈ రికార్డు సాధిస్తావని నాకు ముందే తెలుసు. రాబోయే రోజుల్లో నువ్వు తిరగరాయబోయే రికార్డులకు ఇది ఆరంభం మాత్రమే. 'జనాలు నీపై రాళ్లు విసిరినప్పుడు.. వాటిని మైలురాళ్లుగా మార్చుకుని నీ బ్యాట్‌తోనే సమాధానం చెప్పాలి' అని ఒక పెద్దాయన చెప్పాడు. నువ్వు ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నావు. నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఎప్పుడూ ఇలాగే వినయంగా ఉంటూ మరిన్ని విజయాలు సాధించాలి." అని యువరాజ్ సింగ్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.



గురువు బాటలోనే శిష్యుడు

అభిషేక్ గొప్ప క్రికెటర్‌గా ఎదగడంలో యువరాజ్ సింగ్ పాత్ర ఎంతో ఉంది. దీర్ఘకాలంగా అభిషేక్‌కు యువీ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. మైదానంలో అద్భుతంగా ఆడితే మెచ్చుకునే యువీ, విఫలమైనప్పుడు అంతే తీవ్రంగా హెచ్చరిస్తుంటాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడిన అభిషేక్ శర్మ.. యువరాజ్ సింగ్ ఇచ్చిన సలహాలు, మార్గదర్శకత్వమే ఈ విధ్వంసకర శతకానికి కారణమని తెలిపాడు.

కిరణ్ అబ్బవరం నిర్మాతగా హతః.. ఆసక్తిగా టీజర్



కిరణ్ అబ్బవరం హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ఇప్పటికే తన బ్యానర్‌లో తిమ్మరాజుపల్లి టీవీ సినిమాతో నిర్మాతగా మారారు. తాజాగా తన క ప్రొడక్షన్స్ నిర్మాణంలో మరో సినిమా వచ్చేస్తోంది. ఈ సారి థ్రిల్లర్ జానర్‌లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. కుష్ణ మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి కీలక పాత్రల్లో వస్తోన్న థ్రిల్లర్ మూవీ హతః. ఈ సినిమాకు అనుష్ గోరాక్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని సన్నివేశాలు చూస్తుంటే హారర్ థ్రిల్లర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని దీపావళి కానుకగా నవంబరు 6న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. కాగా.. ఈ సినిమాకు జేసిన్ జార్జ్ సంగీతమందిస్తున్నారు.



సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్.. 'సిగ్మా' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగా జేసన్‌కు ఇదే తొలి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. విడుదలైన ట్రైలర్‌ను బట్టి ఇదొక స్టైలిష్ యాక్షన్, ట్రెజర్ హంట్ మూవీ అని స్పష్టమవుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు, ఛేజింగులు, నిధి అన్వేషణకు సంబంధించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. యాక్షన్, అడ్వెంచర్‌తో పాటు కాస్తంత హాస్యం కూడా జోడించినట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎన్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.

'రాకా'పై పెరుగుతున్న ఆసక్తి.. '37' తర్వాత మరో క్రిప్టిక్ టీజర్!




అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. "అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే 'గ్లోబల్ ట్రయంఫ్' అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన '37' అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు 'గ్లోబల్ ట్రయంఫ్' అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు. 'రాకా' రెండు కాలాల్లో సాగే కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే '37'కు 'గ్లోబల్ ట్రయంఫ్'కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.



మగాళ్లు జిందాబాద్.. శ్రీనందు టైటిల్ రివీల్

టాలీవుడ్ హీరో శ్రీనందు, లక్ష్మీ ప్రధాన పాత్రల్లో వస్తోన్న మూవీ మగాళ్లు జిందాబాద్. ఈ సినిమాకు నారా ప్రవీణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ చూస్తుంటే మగాళ్ల జీవితాల నేపథ్యంలోనే కథ ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్లు పోస్టర్స్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వైవా హర్ష, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా, మదిన్ ఎస్‌కే సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.



ఉపేంద్ర బర్త్‌డే స్పెషల్.. 'జాంబీ రెడ్డి 2' నుంచి రియల్ స్టార్ ఫస్ట్ లుక్ రిలీజ్!

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ఉపేంద్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టర్ తెగ వైరలవుతోంది. ప్రపంచాన్ని తలకిందులు చేసేందుకు రియల్ స్టార్ సిద్ధమవుతున్నారంటూ చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు వెండితెరపై ఎన్నడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతార్‌లో ఉపేంద్ర కనిపించబోతున్నారని మేకర్స్ తెలిపారు. ఆయన పాత్రలో కనిపించే మ్యాడ్‌నెస్, మరియు మాస్ కలగలిసిన సరికొత్త ఫ్లేవర్ ప్రేక్షకులను ఖచ్చితంగా షాక్‌కు గురిచేసేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది. సూపర్‌హీరో తేజ సజ్జాతో కలిసి ఉపేంద్ర స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఈ సినిమాకు ప్రధాన హైలైట్ కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చే మాస్ రచ్చ ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రస్తుతం సర్వత్ర నెలకొంది. మొత్తానికి 'జాంబీ రెడ్డి 2' తో రాబోతున్న ఈ నెక్ట్స్ లెవెల్ మ్యాడ్‌నెస్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ఉద్యోగం అంటూ వ్యభిచారం...

హైదరాబాద్, సెప్టెంబర్ 18: ఉద్యోగావకాశాలు ఇప్పిస్తామని నమ్మించి బంగ్లాదేశ్ నుంచి మహిళలను భారత్‌కు తీసుకొచ్చి, వారిని బలవంతంగా వ్యభిచార కూపంలోకి దింపిన గ్యాంగ్‌లోని 9 మంది నిందితులకు హైదరాబాద్ ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మానవ అక్రమ రవాణా కేసులో శిక్షపడిన వారిలో 8 మంది బంగ్లాదేశ్ పౌరులు ఉన్నారు. **NIA** కోర్టు దోషులందరికీ కలిపి మొత్తం రూ. 1,37,000 జరిమానా సైతం విధించింది. జరిమానా చెల్లించకపోతే కనుక అదనంగా 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 2019లో కేసు నమోదైంది. హైదరాబాద్‌లోని జల్‌పల్లి గ్రామంలోని ఒక ఇంట్లో మహిళలతో బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. 2019 సెప్టెంబర్‌లో పోలీసులు ఆకస్మిక దాడి చేసి అక్కడ నుంచి ముగ్గురు బంగ్లాదేశ్ మహిళలను ఆ దారుణాల నుంచి కాపాడారు. దీంతో పాటు బాలాపూర్ పరిధిలోని మహమూద్ కాలనీలోని ఒక ఇంటి నుంచి మరో మహిళను పోలీసులు రక్షించారువరుసగా మహిళలను వ్యభిచారంలోకి దింపుతున్న కేసుల తీవ్రత దృష్ట్యా ఎన్ఐఏ కోర్టు ఈ విచారణను తమ పరిధిలోకి తీసుకుంది. 2019 అక్టోబర్ 12న కేసును ఎన్ఐఏ రీ-రిజిస్టర్ చేసింది. విచారణలో నిందితులు ఒక నెట్‌వర్క్ ద్వారా బంగ్లాదేశ్‌కు చెందిన మహిళలను భారత్‌కు తీసుకొస్తున్నట్లు ఏజెన్సీ గుర్తించింది. భారత్‌లో మంచి ఉద్యోగాలు, మెరుగైన జీతాలు ఇప్పిస్తామని... మంచి జీవితం ఉంటుందని మహిళలకు ఆశ చూపేవారు. భారత్‌కు తీసుకొచ్చిన తర్వాత ఆ యువతులు, మహిళలను భయపెట్టి, బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టేవారువిచారణలో నిందితులు తప్పు చేసినట్లు ప్రాథమికంగా తేలడంతో 2020 అక్టోబర్ 17న 12 మంది నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొంది. ఎన్ఐఏ వివరాల ప్రకారం.. ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులను 2019, 2020 లలో పశ్చిమ బెంగాల్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఎన్ఐఏ కోర్టులో వీరిపై ఐపీసీ, ఫారినర్స్ యాక్ట్ 1946, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్ 1956 లోని పలు సెక్షన్ల కింద విచారణ చేశారు. మానవ అక్రమ రవాణా కేసులో ఎన్ఐఏ కోర్టు దోషులుగా తేలిన రుహుల్ అమీన్ ధాలీ, మహమ్మద్ యూసుఫ్ ఖాన్ అలియాస్ మహమ్మద్ ఇమ్రాన్, ఇమాముల్ గాజీ అలియాస్ మహమ్మద్ రాణా హుస్సేన్, బీథీ బేగం అలియాస్ ఖదీజా షేక్, మహమ్మద్ అల్ మామూన్, సోజిబ్ షేక్, మహమ్మద్ అబ్దుల్లా మున్షీ అలియాస్ అబ్దుల్ సర్కార్, సురేష్ కుమార్ దాస్ అలియాస్ సాగర్, మహమ్మద్ అయూబ్ షేక్‌లను దోషులుగా నిర్ధారిస్తూ ఎన్ఐఏ కోర్టు సెప్టెంబర్ 17న యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పిచ్చింది.

జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

జమ్మూకశ్మీర్ పోలీసులు ఓ ఉగ్రవాద ముఠా గట్టురట్టు చేశారు. లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక పిస్టల్, మ్యాగజైన్, మందుగుండు సామగ్రితో పాటు రెండు చైనీస్ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు ముమ్మరం చేశారు.
తమ దర్యాప్తులో, జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ, కోట్ చార్వార్ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. వీరు ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, రాజౌరీ-రేసి, పిర్ పంజాల ప్రాంతాల గుండా షోపియాన్ వరకు వారు వెళ్లడానికి సహాయపడ్డారని చెప్పారు. అంతేకాదు నిషేధిత ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్స్ మాడ్యూల్‌లో ఈ ముగ్గురు అనుమానితులు భాగంగా ఉన్నారని పేర్కొన్నారు. వీరిపై రాజౌరీలోని ధర్మసాల్ పోలీసు స్టేషన్‌లో కేసు (ఎఫ్ఐఆర్ నెం. 95/2026) నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై ప్రస్తుతం తాము సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. "ఉగ్రవాదుల మాడ్యూల్‌పై జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు తెలిపాయి. కోట్ చార్వాల్‌కు చెందిన మహ్మద్ అజమ్, జాకీర్ హుస్సేన్, మహ్మద్ ముస్తాఖ్ అనే ముగ్గురు వ్యక్తులు నిషేధిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్ సపోర్ట్ మాడ్యూల్?లో భాగమని తేలింది. 2023లో రియాసిలోని చస్నానాలో జరిగిన ఎన్?కౌంటర్? జరిగింది. అందులో పలువురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే అంతకుముందు ఆ ఉగ్రవాదులకు ఈ ముగ్గురు నిందితులు సాయం చేయడం, ఆశ్రయం కల్పించడం, వారి కోరుకున్న చోటుకు వెళ్లేందుకు సహకరం అందించారు" అని పోలీసులు తమ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.



ఇద్దరు ఉగ్రవాదులు హతం

కాగా, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జేవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టెంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరోవైపు జులై 8న ఓ ఎల్?ఈటీ ఉగ్రవాదిని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్?ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్?పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించి ఆ ఉగ్రవాదిని మట్టుబెట్టాయి.

పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

అరేబియా సముద్రంలో భారత యుద్ధ నౌకను పాకిస్థాన్ నౌక ఢీకొన్న ఘటనకు సంబంధించి ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను భారత్ తిరస్కరించింది. ఈ ఘటనపై పాకిస్థాన్ ఇచ్చిన సమాధానం ఏ మాత్రం సమంజసం కాదని పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఇరుపక్షాల మధ్య ఉన్న సంబంధిత ఒప్పందాల్లోని నిబంధనలను పాటించాలని సూచించారు.
"పాక్ నౌక చేసిన ప్రమాదకరమైన ఓవర్‌టేకింగ్ విన్యాసం, 1991 ఏప్రిల్ నాటి సైనిక విన్యాసాలకు సంబంధించి భారత్, పాక్? ఒప్పందంలోని ఆర్టికల్ 10ను ఉల్లంఘించింది. ఈ ఆర్టికల్ ప్రకారం సముద్రంలో నౌకాదళ విభాగాలు ఒకదానికొకటి మూడు నాటికల్ మైళ్ల పరిధిలో ఉండకూడదు. అంతేకాకుండా, సముద్రంలో నౌకలు ఢీకొనడాన్ని నివారించే అంతర్జాతీయ నిబంధనలను కూడా పాక్? ఉల్లంఘించింది." ఉత్తర అరేబియా సముద్రంలో గస్తీలో ఉన్న 'ఐఎన్ఎస్ కోల్‌కతా' వద్దకు పాకిస్థాన్ నౌక 'పీఎన్ఎస్ హునైన్' ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ఈ ఘటన జరిగిందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే పాకిస్థాన్ చార్జ్ డి అఫైర్స్‌కు భారత్ తీవ్ర నిరసన తెలిపింది. కాగా, ఈ ఘటనలో భారత నౌకకు ఎలాంటి పెద్ద నష్టం వాటిల్లలేదని, అది ప్రస్తుతం సముద్రంలోనే తన విధులను నిర్వర్తిస్తోందని జైస్వాల్ వెల్లడించారు.



అసలేం జరిగింది?

మంగళవారం రాత్రి, ఉత్తర అరేబియా సముద్రంలో భారత నౌక గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే, ఈ ప్రమాదంలో భారత్‌వైపు ఎలాంటి నష్టం వాటిల్లలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నౌక హునైన్ క్లాస్‌కు చెందినదని, భారత్‌ది యుద్ధనౌక అని పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉందని, ఘటన తర్వాత రెండు నౌకలు దూరంగా వెళ్లాయని వర్గాలు తెలిపాయి.

ఎర్ర సముద్రంపై భారత్ ఆందోళన

మరోవైపు ఎర్ర సముద్ర ప్రాంతంలో భద్రతా పరిస్థితి తీవ్రతరం కావడంపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, ఆర్థిక ఆస్తులతో పాటు సౌదీ అరేబియా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకుని హౌతీలు జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి దాడులు ప్రాంతీయ భద్రతకు విఘాతం కలిగిస్తాయని రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. హౌతీల దాడులు ప్రాంతీయ శాంతి, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా బాబ్ అల్ మండబ్ జలసంధి గుండా నౌకాయాన స్వేచ్ఛకు ఇలాంటి పరిస్థితులు ముప్పుగా మారతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరిస్తారని భారత్ ఆశిస్తున్నట్లు చెప్పారు.

బంగ్లాదేశ్ ఒప్పందాలపై

గత అవామీ లీగ్ ప్రభుత్వం హయాంలో కుదిరిన 101 ద్వైపాక్షిక ఒప్పందాలను ఢాకాలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) నేతృత్వంలోని ప్రభుత్వం సమీక్షిస్తోందన్న వార్తలపైనా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ అంశానికి సంబంధించి కొన్ని మీడియా కథనాలను తాము చూశామని జైస్వాల్ తెలిపారు. అయితే బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి భారత్‌కు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక ఒప్పందాలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను భారత్ పరిశీలిస్తుందని తెలిపారు. అధికారికంగా సమాచారం అందిన తర్వాతే దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మాల్దీవులకు ఆర్థిక సాయం

మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి, ఆర్థిక సహాయంపై కూడా విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. మాల్దీవులు తన 150 మిలియన్ డాలర్ల ట్రెజరీ బిల్ ఫెసిలిటీని పూర్తిగా చెల్లించినట్లు తెలిపింది. ఆ దేశంపై ఉన్న ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకుందని వెల్లడించింది. ఇందులో భాగంగా ఐదేళ్ల కాలంలో సుమారు 45 మిలియన్ డాలర్ల వడ్డీ చెల్లింపులను భారత ప్రభుత్వం భరించిందని విదేశాంగ శాఖ పేర్కొంది. మాల్దీవులతో అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, ఆర్థిక సహకారంలో భాగంగా పొరుగు దేశాలకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు వివరించింది.

నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

నీట్ పరీక్షలో నిర్మాణాత్మక సంస్కరణలపై సలహాలు ఇచ్చేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ సూర్యా నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని జాయింట్ సెక్రటరీని ఆదేశించింది. ఈ మేరకు రెండు వారాల్లోగా పురోగతిని తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.
నీట్ పరీక్ష నిర్వహణ కోసం శాశ్వత సిబ్బందితో కూడిన పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడమే అత్యంత కీలకమని కోర్టు స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీఫా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్రాన్ని తాము స్వయంగా సందర్శించి వ్యవస్థను పరిశీలిస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. "వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుందో లేదో, సిబ్బంది ఎలా ఉన్నారో చూడటానికి మేమే ఒక రోజు అక్కడికి వస్తాము. మొత్తం వ్యవస్థకు శాశ్వతత్వం ఉండటమే కీలకం అని మీరు తెలుసుకోవాలి. ఒక శాశ్వత స్థలం, శాశ్వత ఏర్పాట్లు ఉండాలి. కనీసం సగం మంది సిబ్బంది అయినా అక్కడ ఉండాలి. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చినవారు కాకూడదు. శాశ్వత సిబ్బంది ఉండాలి. అప్పుడే ఒక శాశ్వత నిర్మాణం ఏర్పడుతుంది. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొత్తగా ఆధునీకరించిన కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వ్యవస్థను పరిశీలించాలని తాము భావిస్తున్నాం." అని ధర్మాసనం చెప్పింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) తరపున న్యాయవాది తన్వి దుబే దాఖలు చేసిన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆగస్టు 19న విచారించిన సుప్రీం, ఎన్‌టీఏలో సంస్కరణలను సంస్థాగతం చేయాల్సిన అవసరం ఉందని గమనించింది. ఇందుకోసం రాధాకృష్ణన్ ప్యానెల్, నీలేకని కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి తీసుకున్న చర్యల గురించి తమకు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అంతకుముందు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు కమిటీని ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో నందన్ నీలేకనితో పాటు మరో ఐదుగురు ఈ టాస్క్ ఫోర్స్‌లో సభ్యులుగా నియమించారు. ఇస్రో మాజీ చైర్మన్ యస్. సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

ప్రధాన బాధ్యతలు

చీఫా పరీక్ష వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించడం పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం

నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం జరిగింది. ఉపఎన్నికలు జరగనున్న వేళ మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. తమ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్?కు తాము పూర్తి మద్దతు ఇస్తామని మమత ప్రకటించారు. తన వర్గం అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న కొద్ది గంటలకే ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తనకు సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. తామంతా కలిసికట్టుగా బీజేపీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల కోసం మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. అదే సమయంలో ప్రత్యర్థి అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు 'ఎన్వలప్' (కవరు) గుర్తును కేటాయించింది. టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తు విషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య తీవ్ర వివాదం నడుస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయంగా ఉన్న ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే సంచిత ప్రధాన్ దేవ్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం బంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అసలేం జరిగింది?

నందిగ్రామ్ నుంచి మమతా వర్గం తరఫున బరిలోకి దిగిన సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం 'సబన్న'కు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే ఆమె తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉపఎన్నికలో నందిగ్రామ్ నియోజకవర్గంలో 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' వర్గానికి అభ్యర్థి లేకుండా పోయారు.

'ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడమే బీజేపీ లక్ష్యం'

మరోవైపు, ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడం, బలహీనపరచడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని మమత ఆరోపించారు. అలాగే, 28 ఏళ్లుగా ఉన్న తమ పార్టీ అధికారిక గుర్తును ఈసీ ఏ విధంగా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఆ పరిణామాన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు"గా మమతా అభివర్ణించారు. 'గత 28 ఏళ్లుగా, అంటే ఆరంభం నుంచి తమ వద్ద ఉన్న గుర్తును వారు (ఈసీ) ఎలా స్తంభింపజేయగలరు?' అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేవలం బంగాల్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికలను అపహాస్యం చేసిందని ఆరోపించారు. నిన్నటి దాకా తమ పార్టీ గుర్తుపై ఎన్నికై గెలిచిన వారే నేడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముందు ఉద్ధవ్ ఠాక్రే పార్టీని, ఆ తర్వాత ఎన్సీపీని విచ్ఛిన్నం చేశారు. ఇప్పుడు మాపై పడ్డారు. టీఎంసీ పేరు, దాని గుర్తును నిలవనివ్వనని సువేందు అధికారి గతంలోనే చెప్పారు. కానీ, వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారికి మేం తలవంచం" అని మమతా ఆరోపించారు. కాబట్టి, నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, 'ఇండి కూటమిని బలోపేతం చేయడానికి' తమ పార్టీ నిర్ణయించిందని మమత స్పష్టం చేశారు.

మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం రోజు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఆయనకు యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియా ప్రాంత పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇదే సమయంలో భారత్- యూఏఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపైనా చర్చించారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. మోదీ గురువారం రోజు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఇరు నేతల మధ్య ఈ ప్రత్యేక సంభాషణ జరిగింది. పీఎంఓ ప్రకారం, ఈ సంభాషణ సందర్భంగా పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలలో తమ నిరంతర సహకారం, సమన్వయాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నట్లు నేతలు పునరుద్ఘాటించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137